Regd. No. PNL 18

జిల్లా రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

మ్యారేజ్ సీజన్ సందర్భంగా లేడీస్ మాటింగ్స్, షర్టింగ్స్, కెంట్స్ రెడిమేడ్స్‌కు విచ్చేయండి.
విమల్ జంక్షన్
కావుమీది సెంటర్ : 25420 నెల్లూరు.
అథరైజ్డ్ డీలర్స్ Raymond's

ఆంధ్రపై ప్రకృతి పగపట్టిందా?

ఆంధ్ర తీర ప్రజలపై ప్రకృతి పగబట్టి వుందా అన్న సందేహం కల్గుతుంది. చీటికి మాటికి కన్నీరు చిందించే కాపురాలు కూల్చి దాని ప్రతీకార ప్రకోపానికి ఒక అంతు, అవధి లేకుండా పోయాయా అన్న అనుమానం కల్గుతుంది.

6 తేది రాత్రి ప్రకృతి విసిరిన పచ్చటి పైరు సిరుల కోనసీమను పల్లకాటి దిబ్బగా మార్చి పారేసింది ప్రకృతి ప్రకోపం. కళ్ల ముందే కన్నీటి వరదలు పారించింది తుఫాన్ వీర విహారం; కవలగుట్టలు కుప్ప పోసింది ఉప్పెన ఉపద్రవం; లక్షలాది కాపురాలు నిలువునా కూల్చింది వాయు ప్రళయజనం.

6 తేది రాత్రి కాకినాడ సమీపంలో బంగాళా ఖాతంలోకి ప్రవేశించి, మెల్లి మెల్లిగా ప్రాకు కొంటూ 5 తెదికి విశాఖ పట్టణం తీరానికి దగ్గరగా వచ్చిన తుఫాన్ – పున్నట్లుండి వేగం పుంజుకొని కాకినాడ వైపు మళ్లి గోదావరి మీదుగా 6 తేది రాత్రి సేలపైకి తన విషపు పాదం మోపింది. భూమిపైకి వస్తూ వస్తూ తన తోటి 170 కిలోమీటర్ల స్పీడు గాలిని; పెర్లగించుకొని పడిపోయి వుంటాయని అంచనా. పచ్చటి పైరులు తుఫాన్ అనుపాదాల విలయ నృత్య ఘటనలో చిత్తు చిత్తు అయిపోయాయి. 10 లక్షల ఎకరాలలో ధాన్యపు సిరులు జలార్ణవమై పోయి వుంటాయని వూహా. పూరిళ్లు, పెంకుటిళ్లు లక్షల సంఖ్యలోనే నేల మట్టమైనాయి. రోళ్లు, చిన్నా భిన్నమైనాయి. కాలువలకు గండ్లు పడ్డాయి. మురుగు నీటి పారుదల వ్యవస్థ చిందర వందరైంది.

కోనసీమ అందాలసీమ. ప్రకృతి కాంత పరవశంతో, పచ్చటి మేలి ముసుగు కప్పుకొని, సిరుల అందెలు ధరించి, పాగసుల అలంకరణలతో మైమరచి నర్తించే పెట్టి పుట్టిన ప్రదేశం. ప్రకృతి అందాలు చూడాలంటే ఆ పల్లెలకు వెళ్లాలనే పేరు తెచ్చుకొన్న అద్భుత దీవులవి. ఆ దీవుల నిప్పుడు ఆదే ప్రకృతి ఇంత వికృతంగా కాటేయడం చూడశక్యం కావడం లేదు.

ఎన్నో తుఫాన్లు వచ్చి పోయాయి కాని, గోదావరి జిల్లాలను ఇంత దారుణంగా దెబ్బ తీసిన తుఫాన్ ప్రళయం మాత్రం ఇదే. రెండు వారాల క్రితం నెల్లూరు,

కొనసాగింపు 7 పేజీలో

ఐటిని అరెస్ట్‌లలో ఒక నెల్లూరీయుడికి కారాగారం!

350 కోట్ల విదేశీ మారక ద్రవ్య కుంభకోణంలో కేంద్ర ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం ఐటిని కంపెనీపై తీసుకున్న కఠిన చర్యలలో – ఒక నెల్లూరీయుడూ కటకటాల పాలైనాడు. నెల్లూరుకు చెందిన శ్రీ జోవి రెడ్డి ఐటిని కంపెని డైరక్టరు. ఆ కంపెని జనరల్ మేనేజరుగా, వైస్ ప్రెసిడెంటుగా సుదీర్ఘ కాలం పనిచేసి స్వయంకృషితో, నమ్మకంతో డైరక్టర్ స్థాయికి ఎదిగారాయన. మంచి వ్యక్తిత్వం, నత్రువర్తన కల్గినవారు కూడా! కాని, కాలం కలిసి రానప్పుడు ఎంతటి వాడికి కష్టాలు తప్పవు కదా! తాలి విదతలో అరెస్ట్ అయిన అరుగురు డైరక్టర్లలో తానూ ఒకడిగా పోలీసు లాకప్‌లోను, జైలులోను మానసిక వేదన అనుభవిస్తున్నాయ.

కోనసీమ కన్నీటిసీమగా మారిపోయింది; ఉప్పెనొచ్చి చెప్పలేని ఉపద్రవం దాపురించింది!

ఢిల్లీ కాంగ్రెస్ పునరేకీకరణలో నెల్లూరుకు పదవీ ప్రాప్తం?

ఢిల్లీ కాంగ్రెస్‌లో చాలా త్వరిత గతిన మార్పులు సంభవిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో వివి ప్రస్తావన, ప్రమేయం లేకుండా చేయాలనే ప్రయత్నం ప్రారంభ మైంది. అందులో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్‌లోనూ మార్పులు జరుగు తాయని అంచనా. వీనిని అధ్యక్షుడి మార్పు అందులో ఒకటి. కాని రోశయ్య పదవీ త్యాగం ఏ రాష్ట్ర నాయకుడూ కోరడం లేదు.

ఈ మార్పులలో జాతీయ పార్టీ నిర్వహణలో నెల్లూరు జిల్లాకు చెందిన ఒక రాష్ట్ర నాయకుడికి కీలక పాత్ర లభించే అవకాశం వుందని ధృవపడని వార్త.

ఈ పదవీమాలను చూసి రాష్ట్రంలోని కాంగ్రెస్ వాయలంతా వివితో తమకు గల చుట్టరికాలను తెగతెంపులు చేసుకొని, సీతారామ భజన చేసే తొందరలో వున్నాయ. ఎప్పుడు చెయ్యి నిండిన అప్పుడు కప్పులు చేదుతాయని నుమతి శతక కారుడు వూరకే చెప్పాడా?

జిల్లాకు కొత్తమంత్రి ఎందుకొస్తాడు?

జిల్లా మంత్రిత్వ విషయంలో వూకార్లు లాంటప్ మాదల జపాన్ కార్ల కంటే స్పీడుగా షికారు చేస్తున్నాయి. వారిని తీసేస్తారు, వీరిని ఎక్కిస్తారన్న కథలు శర పరంపరగా జనం మధ్యకు వస్తున్నాయి. వీటిలో ఏది నిజమో, ఏది అబద్ధమో, ఏది నమ్మాలో, ఏది నమ్మకుండా వదిలేయాలో అర్థమే కావడం లేదు.

అసలు మంత్రి పద్ద విస్తరణ అనేది జరుగు తుందా అన్నది పెద్ద ప్రశ్న. దీనికి సమాధానం చంద్ర బాబు నాయుడు చెప్పాలి. ఆయన్నా ప్రశ్న అడిగేవారు లేరు; అడిగినా సమాధానం చెప్పే స్థితిలోనూ ఆయన లేరు. తెలుగు దేశం పైలేటు ఏమిటంటే కంపెనీకి తిరుగులేని మేనేజింగ్ డైరక్టర్ చంద్ర బాబు. తాను అనుకున్నప్పుడు అనుకున్న తీరులో మంత్రివర్గ మార్పులు చేస్తారు తప్ప – ఇంకొకరి బలవంతానికి, ఒత్తిడికి లొంగే అవసరం అప్పుడా యనకు లేదు. ఇంకొక ప్రక్క రాష్ట్రాన్ని తుఫాన్ ప్రళయం ముంచెత్తి వుంది. ఈ విపత్తు నుంచి జనాన్ని గట్టెక్కించ డానికి తప్ప, మంత్రి పదవుల పంపకానికి మనసు పెట్టి ఆలోచించే వ్యవధి చంద్ర బాబుకు లేదు. కనీసం ఒక నెల రోజులు ఆ వూసే ఎత్తక పోవచ్చు. అంటే డిసెంబరులోనే లేదా జనవరిలోనో మంత్రి పద్ద విస్తరణ. అప్పటికి ఇంకేమి పరిణామాలు సంభవిస్తాయో, ఎవరెవరి గతులు, రాతలు ఎట్లా మారుతాయో ఎవరూహించ గలరు?

మంత్రి పద్ద విస్తరణే సందేహాస్పదమై నప్పుడు – జిల్లాకు కొత్త మంత్రి ఎవరు, పాత మంత్రులలో ఉద్వాసన ఎవరికి అన్న ప్రశ్న అర్థ రహితం. కాని ఆ వూహాగానాలు జోరుగా జరిగి పోతున్నాయి. రమేష్ రెడ్డికి ఉద్వాసన భాయమన్న వార్త సర్వత్రా వ్యాపించి వుంది. అందుకు ఆధారం ఏమిటన్నది మాత్రమం అంతు బట్టడం లేదు. మంత్రిగా వైఫల్యం చెందారన్న కారణంతో తొలగిస్తే రమేది ఒక వాదన. కాని చంద్ర బాబుకు ఇదొక పరిపీల నాంశంగా కన్పిస్తుందని భావించ లేము. చేపేస్తున్నారు రమేష్ రెడ్డి గారు. ఏ ఎమ్మెల్యే పుట్టలోనూ వేలు పెట్టరాం లేదు ఎమ్మెల్యేలకూ ఆటువంటి "బుర్ర మంకు" లంటేనే ఇష్టం; వుంటేనే నుఖం. పరిక్షిప్త రాజకీయల వీర మాత్రం రమేష్ రెడ్డిపై దృష్టంగా వుంటుంది. అయితే ఎంతో తెలివిగా చంద్ర బాబునాయుడు తిరిగి లేకుండా

మంత్రివర్గ విస్తరణే సందేహాస్పదం – వున్న మంత్రులకు ఉద్వాసన కేవలం వూహాగానం!

ఆయన వంటి వారికి నామకార్థపు దిష్టి బొమ్మలు పదవుల్లో వుంటమే ఇష్టం. పైగా రమేష్ రెడ్డితో జిల్లా ఎమ్మెల్యే లెవరికీ పేచీలు లేవు. మంత్రిత్వం వచ్చిందే చాలునుకొని, బాలాజీ నగర్ పద్దులి తన పొలిమేరలుగా కాలక్షేపం గడుపుతూ, హరి నామస్మరణ మానేశారాయన. ఆ నెపంతోనే చెల్లా చీటి వ్యాయలేదు ముఖ్యమంత్రి. అందువల్ల ఉద్వాసన వూహాగానాలే తప్ప, అది వాస్తవమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. అందులోనూ రమేష్ రెడ్డికి మహర్దశ నడుస్తుం దివ్వుడు; జాతకంలో దశలు గతి తప్పితే రాత మారాల్సిందే కాని, మంత్రిత్వ భాయిలం తెచే భాగ్యం అంత తొందరగా ఆయన్ను వదలి వెళ్లదు.

విద్యామంత్రి దుర్గా ప్రసాదరాకు మంత్రిత్వం సంపాదించి పెట్టిన వైశిక కారణం – చంద్రబాబుకు విధేయత. అదివ్వటికీ మారలేదు; మార్చుకో వలసిన అగత్యమూ రాలేదు. ప్రతిభా భారతి, బాలయోగి వంటి పీయర్ పరిణత నాయకులకు స్థానం కల్పించ వలసి వస్తే ఈ జూనియరకు పెలవు

కొనసాగింపు 7 పేజీలో

ప్రజా సేవలో బిజీ అట – బ్యాంకు అప్పు కట్టలేడట!

కేంద్రమంత్రి ఇబ్రహీం ఘనకార్యం

కేంద్ర పౌర విమానయాన మంత్రి శ్రీ ఏఎం ఇబ్రహీం పండాల్ వివిధ బ్యాంకుల 52 లక్షల రూపాయలు బాకీ పడ్డారు. ఒక్క పైసా కూడా తిరిగి కట్టలేదు. బ్యాంకు అధికారి అయినను వీటిని పంపారు. దానికి ఆయన ఇచ్చిన సమాధానం – నేను రాజకీయాలలో మునిగిపోయి వున్నందు వల్ల వ్యాపారం వైపు శ్రద్ధ చూపలేక పోయాను. ప్రజాసేవలో బిజీగా వున్నాను కాబట్టి, మీ అప్పులేవీ లేవు. పగం మొత్తం తోసేయండి – కరతాను" అని సమాధాన మిచ్చారట.

ఇబ్రహీం అంటే కేంద్రంలో చాలా పలుకుబడి కల్గిన మంత్రి; దేవగౌడ కన్నడ ప్రసంగాలను హిందీలోకి అనువదించేది ఆయనే. అందువల్ల ఎప్పుడూ ప్రధాన మంత్రితోనే వుంటారు. అయిన్నీ అప్పు పూర్తిగా కట్టమని అడిగే ధైర్యం ఏ బ్యాంకు అధికారికి వుంటుంది? రాజకీయాలలో తిరగడమే బ్యాంకు అప్పు ఎగ్గొట్టడానికి; అర్హత అయితే – అందరూ అదే పని చేయరా? మంత్రికి ఆ మాట అనడానికి నోరెల్లా వచ్చింది!

హైదరాబాదు కంపెనీలు రాత్రికి రాత్రి వూరొదిలి వలస వెళ్తున్నాయి!

పబ్లిక్ ఇష్యూలు విడుదల చేయడమే తమ వ్యాపారంగా కంపెనీలను నిర్వహించే హైదరాబాదు "పరిశ్రామిక వేత్తలు" మెల్ల మెల్లగా బోర్డు తిప్పి బారుకొంటున్నారు. 1992-95 మధ్య సంవత్సరాలలో విడుదల చేశాయి. పెద్ద బాకీతోనే వారి పరిశ్రమలకు సరి; ఫ్యాక్టరీలు కట్టడం, వస్తువులు ఉత్పత్తి చేయడం, వ్యాపారం నడపడం, లాభ లాంచడం వంటి కార్యకలాపాలపై వారికి శ్రద్ధే వుండదు. ఒక పబ్లిక్ ఇష్యూ కాగానే రెండవ ఇష్యూకు సన్నాహాలు ప్రారంభించడం వీరికి అలవాటు. అది ముగిసిన తర్వాత పరిస్థితి మళ్లీ మామూలే. వీళ్లవి బ్రీఫ్‌కేస్ కంపెనీలని ప్రఖ్యాతి చెందాయి. అన్నీ కాగితాలపైనే; ఆచరణలో ఏదీ వుండదు.

> పబ్లిక్ ఇష్యూల పేరుతో ప్రజలకు టోపీలు వేసిన మోసగాళ్లు కార్యాలయాలు మార్చి తప్పించుకోను యత్నిస్తున్నారు!

పబ్లిక్ ఇష్యూలపై జనానికి క్రేజ్ వున్నంత కాలం చాలా మంది అదే తీరులో ప్రజలను దోచేసి చేశారు. ఆకర్షణీయ ప్రచారంతో, ఎందుకూ పనికిరాని చెత్త షేర్ల కాగితాలు అంట గట్టి, కోట్లు దోచుకున్నారు.

ఇటువంటి కంపెనీల వాళ్లంతా ఇప్పుడు నిళ్లల్లంగా వెర్రిపోతున్నారు. హైదరాబాదులో అట్టహాసంగా లెక్కకు మించిన కంపెనీలు హైదరాబాదులో పుట్టగొడుగుల వలె పుట్టుకొని వచ్చి పబ్లిక్ ఇష్యూలు

(కొరవ 7 పేజీలో)

హంసతూలికల నుంచి చెరసాల రాతినేలపైకి... !

ఏటికి మూరెడు ద్రవ్య చట్టం అతిక్రమణ విషయంలో ఐటిసి మాజీ ఛైర్మన్ ధైర్యవన్లు ఎదుర్కొంటున్న నేర విచారణ – దేశంలోని కార్పొరేట్ కంపెనీ లన్నింటికీ వెయ్యి ఓల్టుల కరెంట్ పాస్ పని తగిలింది. దిమ్మతిరిగి పోయే రిస్కు ఇది. తమ పలుకుబడితో, న్యాయ నిపుణుల సహకారంతో, ధనబలంతో ఇంత కాలం తమపై ఈగ వాలకుండా తప్పించుకు తిరిగిన పెద్ద పెద్ద వ్యాపార సంస్థల నిర్వాహకులకు ఈ పరిణామంతో జడుపు జ్వరం పట్టుకొన్నది.

దేశంలోని అత్యంత ప్రముఖ వ్యాపార సంస్థలలో ఐటిసి ఒకటి. టాటా, బిర్లా రిలయన్స్ వంటి సంస్థల వలె ఏ పారిశ్రామిక కుటుంబ పెత్తనంలోనూ నడవక పోవడం ఐటిసి విశిష్టత. ఒక బ్రాంచ్ కంపెనీకి ఇందులో మూడవ వంతు వాటా వుంది. మిగతా వాటా అంతా భారతీయ ఆర్థిక [illegible], షేర్ హోల్డర్లు కల్గి వున్నారు. కేవలం వృత్తిపర యాజమాన్యంలో నడవడం ఐటిసి విశిష్టత. దీని యాజమాన్యం ఏ కుటుంబానికీ హారవత్వ హక్కు కాదు. ఐటిసి బర్నీవర్ 5 వేల కోట్లు మాత్రమే అయినప్పటికీ – లాభదాయకత, యాజమాన్య ప్రత్యేకతల వల్ల దానికి భారతీయ కార్పొరేట్ రంగంలో విశిష్ట గుర్తింపు వుంది. దీని ఛైర్మన్‌లు, మేనేజింగ్ డైరక్టర్లు ఉద్యోగుల క్రిందే లెక్క. షేర్ హోల్డర్ల ప్రయోజనాలు పరిరక్షించడం మాత్రమే వారి బాధ్యత. స్వంత ఆస్తులు, స్వంత ప్రయోజనాలకు అవకాశం లేదు. తమ పదవీ కాలం ముగియగానే ఛైర్మన్లు, మేనేజింగ్ డైరక్టర్లు రిటైరై పోతుంటారు.

ఇటువంటి కంపెనీ – చట్టాన్ని అతిక్రమించి, కొన్ని వందల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని దుర్వినియోగం చేయడం విచిత్రం. రిలయన్స్ వంటి కంపెనీలలో ఇటువంటి చట్టధిక్కారాలు సర్వ సాధారణం. వాటి యజమానులు వాటి వల్ల వ్యక్తిగతంగా లాభ పడతారు కాబట్టి – ఇటువంటి అక్రమాలకు పాల్పడడంలో అర్థం వుంది. కాని, ఇక్కడ వ్యక్తిగత లాభానికి ఆస్కారమే లేదు. అయినా అంత పెద్ద కుంభకోణం జరిగి పోయింది.

ఐటిసి తరపున కొన్ని పంపత్సరాల క్రితం అమెరికాలో కొన్ని రెస్టారెంట్లు ప్రారంభించారు. వాటిలో నష్టం వచ్చింది. అక్కడ కంపెనీకి వెర్చడిన బాకీలు చెల్లించే దానికి చితాలియాలనే అమెరికాలోని భారతీయ వ్యాపారుల సహకారం తీసుకొన్నారు. వారి డబ్బు వారికి తిరిగి కట్టడానికి ఇండియా నుంచి తాము ఎగుమతి చేసిన

> ఐటిసి ఆరెస్టులు భారతీయ పారిశ్రామికులను అదరగొట్టాయి; పలుకుబడి, డబ్బు, న్యాయనైపుణ్యం దండగైనాయి; పిక్‌పాకెటర్లు, భీఫ్ ఎగిక్యూటివ్‌లు ఒకే లాకప్‌లో గడపాల్సి వచ్చింది!

పొగాకు విలువ తగ్గించి చూపి; అసలు విలువకు దీనికి గల తేడాను లెక్కల్లో చూపకుండా అమెరికాలో డబ్బు రూపంలో తీసుకొని బాకీ పడ్డబాటు చేశారు. విదేశీ మారక ద్రవ్యంలో విదేశాలలో బాకీలు చెల్లించా లంటే రిజర్వ్ బ్యాంకు అనుమతి కావాలి. అది రావడం చాలా కష్టం. అందువల్ల ఐటిసి అధికారులు తప్పుడారి త్రొక్కారు. అదే అప్పుడు వారి గొంతుకు ఉరి వేసింది. తర్వాత బియ్యం ఎగుమతులలో మరొకసారి నష్టం వస్తే ఇది రూపంలో చితాలియాల ద్వారా సమస్య పరిష్కరించు కున్నారు. అది వారిద్దరి మధ్యనే వుండిపోయి వుంటే ఈ అక్రమ లావాదేవీలలో చితాలియాలకు, ఐటిసి నేతలకు మధ్య వివాదం పర్యవసించి. అది పెరిగి పెద్దదై రచ్చకెక్కింది. చితాలియాలు పలుమార్లు దీనిపై భారత పార్లమెంట్ సభ్యులకు, ఆర్థిక మంత్రులకు లేఖలు వ్రాశారు. కాని, ఎవరూ పట్టించు కోలేదు. ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ ప్రారంభం కావడంతో అందరూ ఖంగుత్తిన్నారు. ఇద్దరు మాజీ ఛైర్మన్లు – సహా, ఛుగ్‌లతో పాటు ఆరుగురు డైరక్టర్లను అరెస్ట్ చేశారు. వారిని సాధారణ నేరస్తుల వలె ఇర్ల నుంచి కలకత్తా సిటీలోని తలతోలా పోలీస్ స్టేషన్ వరకు నడపించుకు వెళ్లారు. ఆ రాత్రి ఆ స్టేషన్ లాకప్‌లో ఏక్ పాకెటర్లు, చిల్లర దొంగల సరసన వుంచారు; జైలులోనూ వారిని సాధారణ ఖైదీల వలె పరిగణించారు; కనీసం ఫ్యాన్ కూడా లేని గదులలో, రాతి దిమ్మలపై పరుండ వలసి వచ్చింది. తర్వాత వారిని అనారోగ్యంతో ఆస్పత్రికి తరలించినా – సాధారణ జనరల్ వార్డులో వుంచారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వాణిజ్య వేత్తల విషయంలో పోలీసులు అంత కఠినంగా వ్యవహరించడం అరుదు. అందులోనూ సహా క్యాన్సర్ రోగి, ఛుగ్ వ్యాధిగ్రస్తులు. కార్పొరేట్ రంగంలో అత్యున్నత వ్యక్తులలో ఒకరిగా చలామణి అయిన వీరికి ఈ గతి పట్టడం తతిమా వ్యాపార వేత్తల గుండెలలో రైళ్లు పరుగెత్తి స్తున్నది.

ఈ కుంభకోణం వెలుగు చూసి, దర్యాప్తు ప్రారంభం కావడానికి కారణం - 13 రోజుల వాజపేయి మంత్రిత్వంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన జస్వంత్ సింగ్. ఆయన ఈ పైలును వెలికి తీసి, దర్యాప్తుకు ఆదేశించారు.

ఈ కుంభ కోణం విలువ 350 కోట్లు. అంత విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని లెక్కల్లో చూపించకుండా తప్పించి, తమ సింగపూర్ బ్రాంచిలో జమ చేయడమే ఐటిసి ఎగిక్యూటివ్‌లు చేసిన నేరం.

దీనివల్ల కంపెనీకి నష్టం రాలేదు; ఎవరూ తినలేదు. కానీ చట్టం పరిధి

కొరవ 10 పేజీలో

ఆడవాళ్లపై అత్యాచారాలలోనూ నెల్లూరుకు అగ్రాసనం!

10 నెలల్లో 139 మంది ఆడపడచుల శీలహరణం

నెల్లూరు జిల్లాకు ఏ గొప్పు వున్నా లేకపోయినా – స్త్రీలపై అత్యాచారాల విషయంలో మాత్రం రాష్ట్రంలోనే అగ్రాసనం లభించెట్లు వుంది. అక్షరాస్యత కోసం, సారాయి నిషేధం కోసం, పాడుపు కోసం ఒక ప్రక్క నెల్లూరు నారీమణులు ఉద్యమాలు నడిపి, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంటే – మరొక ప్రక్క, మన మగధీరులు ఆడపడుచులపై అత్యాచారాల ఉద్యమం నడుపుతున్నారా అని సందేహ పడాల్సినంత అసహ్యంగా వుంది పరిస్థితి.

జనవరి నుంచి అక్టోబరు వరకు దిని పత్రికలు తిరగేసి చూస్తే – 139 అత్యాచార దుర్ఘటనలు కన్పడు తున్నాయి. అంటే వెలకు 14 మంది అతివతుల మగజాతి రురహంకారానికి తల ఒగ్గి – అబలల్లి అభాగినులుగా మారి పోతున్నా రన్నమాట. రెండు రోజుల కొకసారి ఒక మగువ శీలం హరింప బడుతున్న దన్నమాట. ఎంత సిగ్గు నడవలసిన సంగతిది? ఈ లెక్క కూడా పోలీసు రికార్డులకు, పత్రికల దృష్టికి వచ్చిన వాటిని బట్టి వేసింది. ఏ రిపోర్టూ లేకుండా, రచ్చ బండ పంచాయితీలలో వుపయోగించుకొనే రకము మన సమాజం ఇంకా ఎదగ లేదు. అత్యాచారానికి గురైన స్త్రీకి హేళన, అవమానం, అసమానం తప్ప – చర్య తీసుకొనే సాహసం ఆమెలో ప్రేరేపించే సామాజిక మద్దతు లభించదు. సాహసించి కోర్టుకు వెళ్లినా హస్యం దొరకదు. అందు వల్ల తమ కామ తృష్ణ తీర్చి మానవు మద్దగా తప్పు నమసి పోయి సంఘటనలు ఎన్ని వుంటాయో; అసలే పందకి లేకుండా, భయంతో, బాధతో తమ గుండెల్లోని అత్యాచారాన్ని సమారి దేసుకొనే అభాగిను లెంద రుంటారో!

అత్యాచారాల నిరోధానికి కఠిన చట్టాలు వున్నా – వాటిని మరో రూపంలో స్త్రీని మాడలేని ఉసుస్కారులు. నీచ మనస్కులు ఇట్లా చెలరిగి పోతున్నారు.

ఈ విధాని జరిగిన ఈ 139 దుర్ఘటనలలో కెల్లా హీనమైనది, హేయమైనది బుచ్చిలో భాగ్యమ్మ చావు. ఈ నిరుపేద యువతిని కల్లు త్రాగిన యత్నించారు. హేయమైన ఈ దుర్ఘటనలో ఆ బాలిక అనుభవించిన మానసిక వేదన వర్ణింప శక్యం కాదు. నాయుడుపేట పాళెంలో ఒక నిరుపేద యువతిని ఒక డాక్టరు ఆస్పత్రి పేపిల్ పెనే చెరచాడు; ఆగస్ట్ 15 తెల్ల రాత్రి ఆత్మకూరు నడివీధిలో ఒక అమాయక బాలికను వంటరిగా చూచి, వెంబడి, నలుగురు కీచకులు సామూహికంగా అనుభవించారు. ఆ అత్యాచారానికి వారెన్నుకున్న ముహూర్తం – గాంధీ తాత ఆత్మకు చిరశాంతి కల్గించి వుంటుంది. పోలీసులూ కీచక నంతానమే కదా – ఈ కేసులో కనీసం విచారణ కూడా జరపలేదు. యథా సమాజం – తథా రక్షక దళం! సమాజం భక్షించే దిశలో ముందుకు వెళ్తుంటే పోలీసులు రక్షించే దిశలో సమయం వేస్తా చేసుకొంటారా చెప్పండి?

పాక్ ప్రజాస్వామ్య వైకల్యం

పొరుగున వున్న పాకిస్తాన్ లేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ మరొకసారి రాజకీయ సంక్షోభపు వూబిలో పీకల దాకా కూరుకు పోయింది. ఆ దేశ ప్రధాని మంత్రి శ్రీమతి బెనజీర్ భుట్టోను, ఆమె మంత్రి వర్గాన్ని, మొత్తం పార్లమెంటును ఒకే ఒక కలంపోటుతో కాళ్లు పట్టి క్రిందకు లాగేశారు – దౌర్భాగ్యకరు ఫరూఖ్ లెఘారి మితిమీరిన అవినీతి, అదుపు తప్పిన అరాచక పరిస్థితులు, న్యాయ స్థానాల పట్ల అగౌరవం, అలక్ష్యాలనే కారణాలతో భుట్టోను పదవీ భ్రష్టురాలిని చేశారాయన.

ఇది ఒక రకంగా శ్రీమతి భుట్టో స్వయం కృతాపరాధమే. ఇటీవలి కాలంలో ఆమె నియంత వలె మారిపోయారు. ఆమె పరిపాలనలో అవినీతి కట్టలు తెంచు కొన్నది. ఆమె భర్త అసిఫ్ ఆలీ జర్దారి ఆమె మంత్రివర్గంలోనే పరిశ్రమల మంత్రిగా చేరి కొన్ని వందల కుంభకోణాలకు సూత్ర ధారిగా వ్యవహరించి, కోట్లకు కోట్లు కొల్లగొట్టారు. ఇంకొక ప్రక్క కరాచీలో మతకలహాలు, జాతి విద్వేషాలు చెచ్చరిల్లాయి. నరమేధం నిరవధికంగా జరిగి పోతూ వుంది. సైన్యాన్ని దించినా ప్రయోజనం కన్పడడం లేదు. దేశమంతా మాఫియా గ్యాంగుల హస్తగతమై పోయింది. ఎవరి ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది. స్వాతంత్ర్య బెనజీర్ భుట్టో సోదరుడిని పోలీసులు దారుణంగా కాల్చి చంపారు. ఈ పరిణామా లన్నింటినీ నిస్సహాయంగా చూడడం తప్ప ఆమె ప్రభుత్వం ఏమీ చేయలేక పోతున్నది. ఇంకొక ప్రక్క సుప్రీం కోర్టు తీర్పులను బెనజీర్ భుట్టో అపహాస్యం చేశారు; న్యాయ వ్యవస్థ పట్ల ఆమె అనాదరం ప్రదర్శించారు.

వీటన్నింటి పర్యవసానమే ఈ పదవీ పతనం. అధ్యక్షుడు లెఘారి చాలా కాలం నుంచి భుట్టోపై కన్నెర్రగా వున్నారు. నిజానికి ఆమెకు ఒకప్పుడు ఆయన అత్యంత ప్రీతిపాత్రుడు. గతంలో దౌర్భాగ్యకుడు తనను ఇరి తీరులో పదవి నుంచి దింపివేసిన చేదు అనుభవాన్ని గుర్తు పెట్టుకొని, తన తండ్రి కాలం నుంచి తమ కుటుంబంతో సన్నిహితంగా వున్న లెఘారిని దౌర్భాగ్యుడ్ని చేసింది ఆమె. అయితే ఇటీవలి కాలంలో ఇద్దరి మధ్య పొరపొచ్చా లెర్పడినాయి. తన సోదరుని దారుణ హత్యలో దౌర్భాగ్యుడి ప్రచ్ఛన్న ప్రోత్సాహం వుందని ఆమె చేసిన నర్మగర్భ వ్యాఖ్యలు ఆయన్ను కలత పెట్టాయి. ఆయన దృష్టిలో ఈ హత్యకు ప్రేరకురాలు ఆమేనని సందేహం. ఈ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ఆయన భుట్టోను ఒకటికి రెండుసార్లు హెచ్చరించారు. కాని ఆమె లెక్కచేయలేదు. ఈలోగా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల నియామకంలో ఇద్దరి మధ్య కక్షలు చెలరేగాయి. ఆమె అవినీతిపై దర్యాప్తుకు ఒక నిష్పక్షపాత వ్యక్తిని నియమించాలని యత్నించారు. పరిస్థితి మిదిరి పోయింది. ఫలితం – ఈ బర్తరఫ్‌లు.

పాకిస్తాన్ ప్రజాస్వామ్యానికి ఇటువంటి ఒడిదుడుకులు సర్వసాధారణం. యాభై ఏళ్ల స్వతంత్ర తర్వాత కూడా ఆ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ కుంటి నడకలు నడుస్తుంది. ఇప్పటి వరకు ఆ దేశంలో ఒక్క ఎన్నికైన ప్రభుత్వం కూడా పూర్తికాలం పరిపాలన చేయలేదు. రాజకీయ వాదులు మాఫియా గ్యాంగ్ లీడర్ల వలె వ్యవహరిస్తున్నా రక్కడ. పల్లెలలో ఇప్పటికీ అసహ్యకర తీరులో ఫ్యూడల్ ధోరణులు కొనసాగు తున్నాయి. భూస్వాములు చెప్పిందే వేదం. ఎవడి ప్రాణాలకూ భద్రత లేదు. పరిపాలన అస్తవ్యస్తం. అందువల్లే ఆ దేశంలో తరచు సైనిక నియంతల పెత్తనానికి ఆస్కార మేర్పడు తూంది. ఇంకొక ప్రక్క ఆర్థిక వ్యవస్థ పతనం. పాకిస్తాన్ రూపాయికి చిత్తుకాగితం విలువ కూడా లేని పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఎటు చూసినా పేదరికమే! వారి జీవన స్థితిగతుల మెరుగుదలకు ప్రయత్నించే వారెవరూ లేరు. ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష నేతలు ప్రజలను పట్టించుకోరు. మత ఛాందస భావాలతో వారిని తప్పు దారి పట్టించడం ద్వారా మాత్రమే వారు కాలం గడుపుతుంటారు. అందువల్లే ఆఫ్ఘనిస్తాన్, కాశ్మీర్ సమస్యలపై వారికి అంత ఆసక్తి వున్న వనరులన్నీ సైనిక వ్యయానికే సరిపోతుంటాయి.

ఈ పరిస్థితులలో ఇటువంటి ప్రజాస్వామిక వైఫల్యాలు, వైకల్యాలు సహజం. దౌర్భాగ్యకుడు లెఘారి అంత తీవ్ర చర్యకు దిగినా సైనిక జోక్యం లేకపోవడ మొక్కటే ప్రజాస్వామ్య ప్రియులకు వూరట. ఫిబ్రవరి 3 తేది లోగా ఎన్నికలు జరిపించి, నూతన పార్లమెంట్‌ను ఏర్పరుస్తానని హామీ ఇచ్చారు అధ్యక్షుడు లెఘారి. ఆ మాట నిలబెట్టుకొంటే ప్రజలు ప్రతికి బయట పడతారు; లేకుంటే మరొకసారి సైనిక పాలనా చరిత్ర పాకిస్తాన్‌లో పునరావృతం కాక తప్పదు.

జమీన్‌రైతు

8-11-46
పేజీలు:8 వెల:0-1-6

కామ్రేడ్స్ క్యాంపుల్లో కల్లోలం

ఈ మధ్య పిసి.జోషి వైర్లెస్‌లో అటం వేగంతో బెజవాడకు పరుగెత్తు కొచ్చాడు బొంబాయి నుండి. నిండు విచారం మీద కామ్రేడు జోషి రాకకు కారణాలివి అని తెలిసినాయి.

1. ఆంధ్ర పార్టీలో సుందరయ్య - చంద్రల సిగపట్లు శ్రేతి మించినాయి. (2.) ఈ స్థితి తన పార్టీ ప్రధాన స్థానమునకు ముప్పు. బలీయమైన ఆంధ్రా పార్టీ ఐక్య కంఠంతో తన్ను బలపరిస్తే ముదావహం కాని, కొందరు యే డాంగే వెంటనో పడితే తన మూలసిద్ధాంతికి ముప్పేకదా.

చంద్ర బృందం యిదుట సుందరయ్యను తిట్టారు; "నెల్లూరు జిల్లావారు - పదవులకు దూరంగా ఉండ వలసిన వాడు; తగునంటూ అసెంబ్లీ స్థానాన్ని కృష్ణా జిల్లాలోకి వచ్చి రూరి అనేక వేల రూపాయలు ఖర్చు పెట్టించాడు వద్దన్నకొద్ది అంటూ.

కామ్రేడ్ జోషి నిజమైన మార్క్సిస్టు దృక్పథంతో చరిత్రను పరిశీలించాడని సంతోషించాడు. అంతేకాదు - " ప్రత్యర్థులపై చాటి ప్రయోగం సిద్ధాంతం ప్రకారం ఎంతయు సమంజసమైనది. పార్టీ మనుగడకు, బలానికి ఇది యెంతో తోడ్పడింది అని "కర్మవీరుడు" రాజేశ్వరుని పొగిడారు.

ఇక సుందరయ్యను చల్లగా కదిలించారు. "ఆంధ్రలో కాదు - రక్షణ భారతంలోనే నాకుది హస్తం నీవు - నిన్ను కాదంటానా? చంద్ర, చలసాని, ముక్కామల ప్రభృతులంతా నిజమైన కమ్యూనిష్టులు కారు. మార్క్సిజాన్ని కరెక్టుగా అర్థం చేసుకొన్న ఆంధ్రా నాయకుడు ఉన్నాడంటే అది నీవొక్కడివే. లాభ ప్రయోగ సిద్ధాంతం గురించి మనిద్దరి మధ్య భేదాభిప్రాయ లుండొచ్చు. నన్నునడిగట్ట ముంచి రెక్కలు గట్టుకొని తిరిగే డాంగేను గద్దె యెక్కిస్తావా?"

50 ఏళ్ళ క్రితం ఈ వారం

స్వకార్య మాడేరింది కాని స్వామికార్యం సామూలత చెందలేదు. పైగా సుందరయ్య - జోషి రవరవలు త్వరలో విధి కెక్కుతాయని వినికిడిగా ఉంది. ఇది జోషి పుణ్యం.

పత్రికల కామందుల ముందు పత్రికా రచయితలకు స్వేచ్ఛలేదు

పత్రికలను కొనివేసి ప్రజాభిప్రాయాన్ని కల్పించే గొప్పవారి కంపెనీలను 'ఖతేరా' అనేటందుకై ఢిల్లీ శాసనసభలో ఒక ప్రతిపాదన రాలోతున్నదని వింటున్నాము. పండిత

కొరవ 10 పేజీలో

అధికారులను అవమానించడం మంత్రులకు మర్యాద కాదు!

నలుగురిలో అధికార్లను కించ పరచరం రాజకీయ నాయకులకు ఫ్యాషన్ పోయింది. అధికార్లను రాజకీయ నాయకులు సక్రమంగా పనిచేయ నివ్వరు. ప్రతి విషయంలోనూ కోక్యం చేసుకొంటారు. ప్రతి కాంట్రాక్టు విషయంలోనూ కొందర్ల దగ్గర నుండి బిల్లులు ఇచ్చే వరకు వీరి కోక్యం ఎక్కువ. నిజాయితీగా పనిచేసే యువ అధికారి గూడూరు ఆర్డివో శ్రీనివాస రాజును పదిమందిలో పంచాయితీ రాజ్ శాఖామంత్రి అవమానించడం బాగాలేదు. నాయకులు చేసే నామర్హ పనులను అధికారులు వెల్లడించడం మొదలెడితే ఒక్కడూ నాయకుడిగా మనలేడు.

గూడూరు పి. వెంకటసుబ్బయ్య

పిల్లే తప్పు చాలా ఉంది

సెప్టెంబర్ 20 తేది జమీన్ రైతు సంచికలో జనవాణి శీర్షికలో ప్రచురితమైన ప్రతిభకు పురస్కారం ఏది? ఉత్తరం చదివాక ఇది వ్రాయాలని పించింది. ఉత్తరం వ్రాసిన సుబ్బారావు గారు కృత్రిమ పెట్రోలు కనుగొన్న రామన్ పిల్లా తాను నృష్టించిన అద్భుతాన్ని అందరి ముందు గారడి వాడిలా ప్రదర్శించు కోవాల్సి వచ్చిందని బాధ పడ్డారు. ఏ దేశంలోనైనా క్రొత్తగా కనుగొన్న విషయాలకు పేటెంట్ రావలంటే కనుగొన్న దాన్ని శాస్త్రీయంగా నిరూపించాలి. భారత దేశంలో అటువంటి శాస్త్రవేత్తల కమిటి ముందు పిల్లే ఒక్క చుక్క పెట్రోలు కూడా ఉత్పత్తి చేయ లేకపోయారు. శాస్త్రవేత్తల ఎదుట ఆయన తన ప్రయోగం విజయ వంతం చేసి చూపించి ఉంటే ప్రపంచం యావత్తూ పిల్లేకు నీరాజనాలు పలికి ఉండేది.

గౌహతి డాక్టర్ ఇ. ప్రభాకర్

శివారెడ్డిని మరువలేను

నేను 50 సంవత్సరాల నుంచి జమీన్ రైతు పత్రికను క్రమం తప్పకుండా చదువు తున్నాను. మొదటి పేజీలో మొదటి అక్షరం మొదలు, చివరి పేజీలో డిక్లరేషన్ కూడా చదవడం నా అలవాటు. ముఖ్యంగా శివారెడ్డి పద్యాలంటే చెవి కోసుకొంటాను. ఆయన దినంగతులైన విషయం పత్రికలో చదివి చాలా బాధ పడ్డాను. శివారెడ్డి జిల్లా నలుమూలల్లో జరిగే విషయాలపై తనదైన శైలిలో పద్యాలు వ్రాసేవారు. ఆయన పద్యాల వల్ల కొంత నెల్లూరు మాండలీకం కూడా నాకు వంట బట్టింది. ఒకసారి మా ఇంట్లో పెళ్లి జరిగిన సమయంలో శివారెడ్డిని గౌరవించ లేని కార్డు పంపి, రాను పోను ఖర్చులు మనియార్డర్‌లో పంపాను. కాని కార్డు మాత్రం స్వీకరించి డబ్బు తిప్పి పంపుతూ 'విప్ర సొమ్ము కంటె విషం మేలంటూ' ఆఖరి పంక్తిలో పేర్కొంటూ ఒక పద్యం వ్రాసి పంపా రాయన. ఆ పద్యం జాగ్రత్తగా దాచుకొన్నాను. అటువంటి శివారెడ్డి లేరంటే హృదయం బరువెక్కు తుంది.

అల్లూరు గూడా రామ్మూర్తి

సణుగుడు బాగుంది

జమీన్‌రైతు పత్రికలో సణుగుడు శీర్షిక క్రింద ఇటీవల వచ్చిన అభిప్రాయాలు బాగున్నాయి. ముఖ్యంగా ప్రజాస్వామ్య ఉద్యమం అంటూ ఎగిసి పడుతున్న జయప్రకాష్ నారాయణ అధికారంలో ఉండగా చేసిన సేవలు చక్కగా ఎత్తిచూపారు. జిల్లా పరిషత్ వ్యవహారం, రాష్ట్రపతి కాంట్రాక్టర్ల విషయాలు ఆలోచించే విధంగా వున్నాయి. అరెస్ట్ మీద వ్రాసిన వ్యాసం చాలా ఉపయుక్తం. నెల్లూరులో శబ్ద కాలుష్యం వివరితమై పోయింది. దీని మీద ఒక వార్త వ్రాసి అధికారులను మేలుకొల్పు ప్రార్థన.

పొదలకూరు వి. పద్మావతమ్మ

కొరవ 7 పేజీలో

రోడ్లరిపేరు పేరుతో ప్రజల కంట్లో దుమ్ము

వరదకు దెబ్బతిన్న రోళ్ల అగ్రహారానికి మరమ్మత్తు పేరిట ఎర్రమట్టి తెచ్చి గుంటల్లో క్రుమ్మరిస్తున్నారు అధికారులు. అది ఎర్రటి గ్రావెల్ అయినా బాగుండేది; కాని నల్ల మట్టి. కొంచెం తడారగానే తెరలు తెరలుగా లేచి జనం కళ్లలో కారం వలె పడుతున్నది. రోడ్డే లేదున్నంటే – నంటి వింతా ఒక పార వలె ఎర్రటి పోతుంది దుమ్ము. వాలుగు లారీలు వెళ్లగానే తిరిగి గుంటలు యథాప్రకారం ప్రత్యక్షం. విన్న (31 తెది) రాత్రి పడిన నాలుగు చినుకుల వానకు ఆ నల్ల మట్టి అతుక్కుగా మారిపోయింది.

పోనీ పోసే మట్టి అయినా చాలినంత పోస్తున్నార అంటే అదీ లేదు. ఒక ట్రాక్టర్‌లో తెచ్చి – అక్కడొక తట్ట, ఇక్కడొక తట్ట విసిరేసి వెళ్తున్నారు. ఈ మట్టి పేరుతో ఎంతెంత బిల్లులు తయారు కావాలో, ఎన్ని లక్షలు ఎందరెందరు భోంచేయాలో పాపం!

వివేక పదవ ప్రయాణం

మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి 2 తెది పెన్నా నదిలో పదవ ప్రయాణం చేశారు. టౌనకు నీటి సరఫరా చేసే మునిసిపల్ బావుల స్థితిగతులు పరిశీలిం చేందుకు ఒక నాటు పడవలో మునిసిపల్ కమిషనర్ రామసుబ్బా రెడ్డితో కలసి వెళ్లి నదిలోని 14 బావులకు గాను 6 బావులకు మోటలు దెబ్బతిన్నాయని; వాటికి వెంటనే రిపేర్లు చేయించాలని ఆదేశించారు.



పెన్నానదిలో మంచినీటి బావుల తనిఖీకి నాటుపడవలో వెళ్తున్న మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి, కమిషనర్ రామసుబ్బారెడ్డి

నాయకుల అవినీతి నుంచి దేశాన్ని కాపాడగల్గేది న్యాయ వ్యవస్థే!

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా సమావేశం 3 తెది ఇందిరా భవన్‌లో అత్యంత ఆడంబరంగా జరిగింది. న్యాయ మూర్తులు, న్యాయ వాదులు పాల్గొన్న ఈ సమావేశంలో హుందాతనం కొట్టచ్చినట్లు కనపడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి రమేష్ మాధవ్ బాపట్ మాట్లాడుతూ న్యాయవాదుల సహాయ, సహకారాలు లేనిదే ఏ కోర్టులో కూడా కేసులు పరిష్కారానికి నోచుకో వన్నారు. కోర్టుల్లో కుప్పలు, తెప్పలుగా పేరుకు పోతున్న పెండింగ్ కేసుల పరిష్కారానికి న్యాయమూర్తులు లోక్ అదాలత్‌లను ఆయుధంగా ఉపయోగించాలని సలహా యిచ్చా రాయన. అదాలత్‌ల ఫీజులు మాత్రమే కాపాడ గలదన్నారు. జిల్లాలో కోర్టుల్లో పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు కోరితే 13 వేల మంది అప్లికేషన్లు పంపారని, దేశంలోని నిరుద్యోగ సమస్యకు ఇంతకంటే వేరే ఉదాహరణ అవసరం లేదన్నా రాయన. సభకు న్యాయవాది లీలామోహన్ అధ్యక్షత వహించారు. రిటైర్డ్ హైకోర్టు జడ్జి కృష్ణస్వామి రెడ్డి, అదనపు జిల్లా జడ్జి జి. శ్యామసుందర రావు సభలో మాట్లాడారు. న్యాయవాది బివి రమణారెడ్డి మొత్తం కార్యభారం మోశారు.

కొరవ 10 పేజీలో

లాయర్ల సభలో న్యాయమూర్తుల చిటపటలు!

రావని న్యాయ వాదులు బెంగ పడాల్సిన పనిలేదని, దీనికి మార్గాలున్నాయని చెప్పి, వాటిని వివరించారు. సమావేశ నిర్వాహకులు తనను 'జ్యూడిషియల్ యాక్టివిజమ్' అనే కంశంపై మాట్లాడ మన్నారని కాని, దేశంలోని ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఆ అంశంపై మాటాడ దలుచు కోలేదని వివరణ ఇచ్చారు. జిల్లా జడ్జి శ్రీ బి. చంద్ర కుమార్ ఉపన్యాసం కరకుగా వుండింది. ఎంతో కష్టపడి సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని అవినీతి పరులైన నాయకులు తమ కబంధ హస్తాల్లో ఇరికించుకొని దేశాన్ని ఏలుతున్నారని; ఈ దశలో దేశాన్ని ఒక్క న్యాయ వ్యవస్థ మాత్రమే కాపాడ గలదన్నారు.

జిల్లాలో 13 వేల మందికి పక్కా ఇళ్లు

జిల్లాకు బలహీన వర్గాల గృహనిర్మాణ పథకం క్రింద ఈ యేడాది 13 వేల గృహాలు కేటాయించినట్లు కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావు చెప్పారు. పూర్తిగా గ్రామీణ నియోజక వర్గాలుగా గుర్తింప బడిన 7 నియోజక వర్గాలలో ఒక్కొక్క దానికి వెయ్యి గృహాలు కేటాయించారు; గూడూరు, కావలి, నాయుడుపేట నియోజక వర్గాలకు 800 గృహాల చొప్పున; మిగిలిన 3,600 ఇళ్లు బీడి కార్మికులు, మత్స్య కారులు, బోగినులు, ప్రజల వద్దకు పాలనలో ఎంపిక చేయబడిన అర్హులైన అర్హీదారులకు ఇస్తారట. ఒక్కొక్క ఇంటి విలువ 12 వేలు. వీటికి సంబంధించి 50 శాతం లబ్ధిదారులను ఎమ్మెల్యేలు, 50శాతం మందిని జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి ఎంపిక చేస్తుంది.

పట్టణ గృహనిర్మాణ పథకం క్రింద నెల్లూరుటౌన్‌కు వెయ్యి, కావలికి 200, గూడూరుకు 200 నాయుడు పేటకు 200 ఇళ్లు ప్రత్యేకంగా కేటాయించారు. వీటి నిర్మాణ విలువ 15వేలు.

అదనంగా కిరోసిన్

అక్టోబర్ నెలకు అదనపు కిరోసిన్ కోటాను విడుదల చేశారు. కాని ఎంత అదనపు కోటా ఇచ్చారో; కార్డుదారులకు ఎన్ని లీటర్లు ఇస్తారో కలెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేయలేదు.

నెల్లూరు సంగతులు

రైతులను బ్యాంకర్లే అప్పు ఎలిచ్చిరక్షించాలి

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. సాంబశివ రావు కోరారు. 6 తెది సైక్లోన్ మిటిగ్ హాలులో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ పంట రుణాలతో పాటు పొలాలు బాగు చేసుకొనేందుకు రుణ సౌకర్యం కల్పించాలని సలహా ఇచ్చారు. సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరక్టర్ కె. విజయానంద్, డైనీ డి.సి. చంద్రమౌళి, నాబార్డ్ జిల్లా మేనేజర్ మంజూనాథ్ పాల్గొన్నారు.

లాయర్స్ యూనియన్ కార్యవరం

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నెల్లూరు శాఖ నూతన కార్యవర్గాన్ని 3 తెది ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా ఎం. లీలామోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్ నటరాజన్, ఉపాధ్యక్షులుగా పాలమన్, కె. శేషారెడ్డి, బి. మురళికృష్ణ, బి. కోటయ్య, రవీంద్ర రెడ్డి, జనరల్ సెక్రటరీగా బివి రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎం. సోమశేఖర్, ఎలవి. రమణయ్య, ఎన్. రామకృష్ణ ప్రసాద్, రోతదార్, కెవి శేషారెడ్డి, కోశాధికారిగా దివిఎస్ ప్రసాదును ఎన్నుకొన్నారు.

రేషన్ బియ్యం

కొడిపోలలో పంపకానికి నవంబరు కోటా క్రింద 7 వేల 86 టన్నుల బియ్యం, 1170 టన్నుల చక్కర, 200 టన్నుల గోధుమలు విడుదల చేశారు.

రెండు నెలల్లో కొత్త భవనాల్లో కాలేజి

వేణుగోపాల స్వామి డిగ్రీ, జూనియర్ కళాశాల 13వ సంస్థాపక దినోత్సవం 7 తెది కళాశాల ప్రాంగణంలో వేడుకగా జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఆనం వివేకానంద రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళాశాల కమిటి స్థాపక ఛైర్మన్ దివంగత ఆనం వెంకట రెడ్డి చిత్రపటానికి జిల్లా పర్చిబోర్డ్ ఛైర్మన్ పోతి ఫైదర్ పూలమాల వేసి నృత్యాంజలి ఘటించారు. రోజు పనిని పూర్తి చేయించి 2 నెలల్లో కళాశాలను ఆనం వెంకన్న నగర్‌లోని నూతన భవనంలోకి తరలిస్తా మన్నా రాయన. కళాశాల నూతన భవన నిర్మాణానికి ఈ సందర్భంగా కళాశాల బికామ్ విభాగంలో అత్యున్నత మార్కులు సాధించిన కుమారి జ్యోతికి ఆనం వెంకట రెడ్డి స్మారక బహుమతి 1116 రూపాయలను మునిసిపల్ వైస్ ఛైర్మన్ వి. దశరథ రామయ్య చేతుల మీదుగా అందజేసారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బివి అశోక్ కుమార్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు మునాఫ్, లక్ష్మయ్య, కాలేజి కమిటి సభ్యులు

వేణుగోపాలస్వామి కళాశాలకు మోక్షం

సిసి సుబ్బరాయుడి విరాళం!

నెల్లూరు జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సిసి సుబ్బరాయులు వరద బాధితులకు 25 వేల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని మార్కెటింగ్ మంత్రి రమేష్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపా రాయన.

వరద సాయం తెలుగు దేశం నేతల పరం

వరద సహాయక చర్యలకు జవాబుదారీ వహిస్తానన్న కలెక్టర్ 1 తెది జరిగిన అఖిలపక్ష సమావేశానికి రానుండా తప్పించు కొన్నారని డిసిసి అధ్యక్షుడు ఆనం సంజీవ రెడ్డి ఆరోపించారు. 3 తెది ఇందిరా భవన్‌లో తిరుపతి ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యంతో కలసి విలేకరులతో మాట్లాడా రాయన. వరద సహాయక పనులన్నీ తెలుగు దేశం పార్టీ నాయకుల పరమయ్యాయని, ఈ పనులపై కలెక్టర్ శ్వేత పత్రం ప్రకటించాలని కోరారు. తమ అనుచరులకు పనులిప్పిస్తున్న ఎమ్మెల్యేలను, ఈ పనులకు జవాబుదారీగా పెట్టాలని సూచించా రాయన. ఆత్మకూరు నియోజక వర్గంలో సంజీవ రెడ్డి బంధువులు కాంట్రాక్టులు పొందారన్న విషయాన్ని ఒక విలేకరి ప్రస్తావించగా, సమాధానం చెప్పలేక విషయాన్ని దాట వేసారాయన. రెగ్యులేటర్లు లేకుండా తెలుగు గంగ పనులు పూర్తి చేయడం, నాసిరకమైన మట్టిని వాడడం వల్ల పలుచోట్ల గండ్లు పడినట్లు చెప్పారు.

తిరుపతి ఎమ్మెల్యే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు నియోజక వర్గానికి 100 కోట్లు సహాయం చేయమని ప్రధానిని కోరినట్లు వివరించారు. ప్రజల సేవకన్నా టిక్కెట్ ఇప్పించిన వాయకులకు సేవ చేయడానికే సమయం సరిపోతుందని తాను నెల్లూరు సభలో వ్యాఖ్యానించ లేదని; పత్రికలు తాను చెప్పిన విషయాన్ని మరో రకంగా ప్రచురించాయని సుబ్రహ్మణ్యం వివరణ ఇచ్చారు.

కారాపినందుకు కానిస్టేబిల్‌కు మంత్రి చీవాట్లు

గూడూరు ఎక్సైజ్ సిబ్బందిపై రాష్ట్ర విద్యామంత్రి దుర్గాప్రసాద్ విరుచుక పడటం ఈ మధ్య ఎక్కువై పోయింది. మొన్నటి రోజు ఎస్కార్టు లేకుండా గూడూరు వస్తుండిన మంత్రి కారును చిల్లకూరు వద్ద ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆపారు. దీంతో ఎర్రెత్తిన మంత్రి కారు దిగి కానిస్టేబుల్‌పై ఎడాపెడా తిట్ల వర్షం కురిపించారు. కారుపై బ్లూలైట్ వెలుగుతుంటే మంత్రిదని, రెడ్ లైట్ వెలుగు తుంటే పోలీస్ కారని నీకు తెలియదా? నీకెవరు ఉద్యోగం ఇచ్చారని గదమాయించే సరికి పాపమా కానిస్టేబుల్ సారీ చెప్పి, సెల్యూట్ కొట్టాడట.

ట్రాన్స్‌ఫార్మర్లతో పొంచి వున్న ప్రమాదం

అనంత సాగరం మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను జన సమర్థమైన ప్రదేశాల్లో ఎటువంటి రక్షణ లేకుండా ఏర్పాటు చేసి ఉండడంతో అవి ప్రమాద నిలయాలుగా మారాయి. వీటిని అమర్చ వలసినంత ఎత్తులో అమర్చడం లేదు. పిల్లలకు సైతం అందేంతగా మీటరు వెడల్పు, పొడవు గల దిమ్మె కట్టి దానిపై పెట్టేస్తున్నారు. చుట్టూ కంచె కూడా వేయడం లేదు. ఫీజు బాక్సులకు కూడా మూతలు లేవు. ఫీజు వైరుకు బదులు విద్యుత్ తీగలతోనే డైరక్టు కనెక్షన్ ఇస్తున్నారు. గ్రామాల్లో ఈ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెల చుట్టూ చేరి పిల్లలు ఆడుకొంటుండంతో ఏమరుపాటు సమయంలో ప్రమాదాలు ముంచు కొచ్చేట్లున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతోనే సరిపెట్టుకోక రక్షిత ఏర్పాట్లు కూడా చేయాల్సిన అవసరం ఉంది.

బల్బుకోసం తగాదాపడి...

అన్నదమ్ము లిద్దరూ విడిపోయి వేరు వేరు కాపురాలు పెట్టారు. పాత ఇంట్లో బల్బు కోసం ఇద్దరి మధ్య తగాదా జరిగింది. అవమానం భరించలేని అన్న, ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించు కొన్నారు. అనంత సాగరం హరిజన వాడలో 7 తేది జరిగింది సంఘటన. మంటలు అర్పబోయిన వాళ్లను రాళ్లతో కొట్టి ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకోవడంతో ప్రక్కన వున్న రెండిళ్లు తగలబడడంతో పాటు 7 గేదెలు గాయపడ్డాయి. అతని పేరు చక్రయ్య; గతంలో అక్షరదీపం, సారా, పొదుపు ఉద్యమ ప్రచార నాటకాలల్లో పలు పాత్రలు పోషించారు.

అనంతసాగరంలో తరగతుల బహిష్కరణ!

అనంతసాగరం ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు 5 తేది తరగతులు బహిష్కరించారు. గత నాలుగు నెలలుగా ప్రధానోపాధ్యాయుడితో పాటు, సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు లేకపోవడంతో సిలబస్ కాలేదని విద్యార్థుల ఆరోపణ. వారం రోజుల్లోగా పోస్టులు భర్తీ చేయకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. గ్రామస్తులు కూడా విద్యార్థుల పోరాటానికి మద్దతు పలికారు.

తడిచిన ధాన్యం అమ్ముకొనేందుకు పర్మిట్లు

వరదలు, వర్షం వల్ల తడిసిన రంగుమారిన ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలలో విక్రయిం చేందుకు ఎమ్మార్వోలు రైతుల కిచ్చిన సర్టిఫికెట్లను అనుసరించి కలెక్టర్ పర్మిట్లు మంజూరు చేస్తారు. తడిసిన రంగుమారి చెడిపోయిన ధాన్యంగల రైతులు ఎమ్మార్వో నుండి సర్టిఫికెట్లు పొంది పౌరసరఫరాల విభాగం కార్యాలయంలో పర్మిట్లు పొందవచ్చని కలెక్టర్ కార్యాలయం తెలియ జేస్తున్నది.



ఉదయగిరి పల్లెల్లో వరద బాధితులను పరామర్శించ డానికి మోకాటి లోతు నీటిలో ఒక వాగు దాటుతున్న ఎమ్పీ మాగుంట పార్వతమ్మ

అడవులధికారులే ఎర్రచందనం లారీలకెక్కించి అమ్ముతున్నారు

కంచే చేను మేసిన చందాన అటవీ సంపదను కాపాడ వలసిన అటవీ శాఖ అధికారులే స్మగ్లర్లతో చేతులు కలిపి విలువైన ఎర్రచందనాన్ని దగ్గరుండి లారీలకు ఎక్కిస్తున్నారు. రాపూరు మండలంలోని గోనుపల్లి, దాచూరు, పెంచలకోన అడవుల్లోని చందనం దుంగలను దగ్గరుండి లారీల కెక్కించారు. ఈ విధంగా 25 లక్షల రూపాయల చందనాన్ని బయట ప్రాంతాలకు పంపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. లంచాలు మరిగిన అధికారుల వల్ల ఈ ప్రాంతంలో చందనం చెట్లే కనపడ కుండా పోయే ప్రమాదం వచ్చి పడింది. ఈ ప్రాంతంలో పనిచేసే అటవీ శాఖాధికారులను మూకుమ్మడిగా బదిలీ చేస్తే తప్ప స్మగ్లింగ్‌ను అరికట్టడం వీలుకాదు.

మాగుంట పార్వతమ్మ పర్యటన!

నెల్లూరు, ప్రకాశం జిల్లాలో వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నట్లు ఒంగోలు ఎమ్పీ శ్రీమతి మాగుంట పార్వతమ్మ చెప్పారు. 2 తేది కలిగిరి, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో పర్యటించి బాధితులను పరామర్శించా రామె. వింజమూరు మండలంలోని రైతాంగం ఆకుతోటల్లో పదిరోజుల పాటు నీళ్లు నిలవడం వల్ల తీవ్ర నష్టాలకు గురయ్యారని, ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున తమకు పరిహారం

జిల్లావార్తలు

ఇప్పించేందుకు కృషి చేయాలని పార్వతమ్మకు వినతి పత్రం సమర్పించారు. కొండాపురం మండలంలోని కోటివారి పల్లిలో భారీవర్షాల వల్ల తాము నష్టపోయినట్లు ఆ గ్రామ ప్రజలు ఎమ్పీకి విన్నవించారు. చేనేత కుటుంబాలు వర్షాలకు బాగా నష్టపోగా, బాధితులను గుర్తించడంలో అవకతవకలు జరిగాయని గొట్టిగుండాల గ్రామస్తులు పార్వతమ్మ దృష్టికి తీసుకొచ్చారు. పర్యటనలో పార్వతమ్మ వెంట మాజీ శాసన సభ్యులు పాటాల జానకిరాం, చెన్నారెడ్డి పెంచల రెడ్డి, దుత్తలూరు మండలాధ్యక్షుడు ఎం. తిరుపాలు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పర్యటనలో పాల్గొన్నారు. 4 తేది నెల్లూరు జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావును కలిసిన పార్వతమ్మ బాధితులను ఉదారంగా ఆదుకోవాలని, తన ద్వారా కాగల పనులు తెలిపి చేయించుకో మని చెప్పి వచ్చారు.

రాపూరులో పలకని ఫోన్లు

రాపూరులోని టెలిఫోన్లు అలంకార ప్రాయ మయ్యాయి. గత రెండు నెలలుగా ఇక్కడి టెలిఫోన్లు మూగబోవడంతో వినియోగ దారులు పడరానిపాట్లు పడుతున్నారు. కొత్తగా ప్రారంభించిన ఎస్టీడి ఎక్ఛేంజ్ లైన్లూ ఇదే విధంగా ఏడుస్తున్నాయి. పొదలకూరు

కొరవ 10 పేజీలో

PUBLIC NOTICE

TO WHOMSOEVER IT MAY CONCERN

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట మేమనగా శ్రీమతి మిల్‌డ్రెడ్ భాస్కర రావు, W/O భాస్కర రావు, తన పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు K.C. గిరినాథ్ మరియు శ్రీమతి K. గిరిజాకుమారి, W/O P.S. రవిచంద్రన్ తన పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు P.S. రవిచంద్రన్‌ల ద్వారా మరియు K.C. గిరినాథ్, K.B. జయకుమార్ గారలు నెల్లూరు బిట్-I, CAS Nos. 474/3P, 474/2B, 473/Pలో యున్న CAM లేఅవుట్ నందలి ప్లాటును నాకు విక్రయ అగ్రిమెంటు ద్వారా స్థలమును విక్రయించుటకు ఒప్పుకొని అడ్వాన్సు తీసుకొని యున్నారు. అంతేకాక వారు వారి భాగమును

స్టాంపులపై కొరవ క్రయ ధనము తీసుకొని వ్రాయించి ఇచ్చే లాగున, అట్లు వారికి భాగములు కుదరని ఎడల సదరు భాగములను కోర్టు ద్వారా పరిష్కరించుకొని తర్వాత నాకు విక్రయ పత్రము వ్రాయించి ఇచ్చేలాగున, శ్రీమతి మిల్‌డ్రెడ్ భాస్కర రావు, శ్రీ K.C. గిరినాథ్ మరియు శ్రీ K.B. జయకుమార్ గార్లు ఒక అగ్రిమెంటును, శ్రీమతి K. గిరిజా కుమారి ఆమె పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా మరియొక అగ్రిమెంటును వ్రాయించి ఇచ్చి వున్నారు. సదరు ఆస్తిని ఇతరులు కొనుగోలు చేయుటకు ప్రయత్నించు చున్నట్లుగా రూఢిగా తెలిసినది. అట్లు ఏ విధమయిన లావాదేవీలు చేసికొన్న నన్ను కాని, నా హక్కులను గాని భంగము కలిగించ నేరవు.

డాక్టర్ ఎస్. శివకుమార్

B.R. Adv - 24851



నెల్లూరు గుచ్చుళ్లు

విమర్శకుడు

సోనియాతో జనార్దన రెడ్డి సమావేశం

మాజీ ముఖ్య మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి రాజీవ్ సతీమణి సోనియా గాంధీని కలిసి వచ్చారు. అది మర్యాద పూర్వక కలయికో, రాజకీయ ప్రాముఖ్యత కల్గిన సమావేశమో మనకు తెలియదు.

వెంకయ్య నాయుడు

బిజెపి ఆలిండియా జనరల్ సెక్రటరీ శ్రీ ఎం. వెంకయ్య నాయుడు 4 తేది నెల్లూరు వచ్చారు; 5, 6 తేదులలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాలలో వరద పర్యటన చేసి వెళ్లారు.

లక్ష్మిపార్వతి

ఎన్‌టిఆర్ సతీమణి శ్రీమతి లక్ష్మిపార్వతి 12 తేది ఉదయగిరి వస్తున్నారు; ఆ రాత్రికి అక్కడే మకాం. 13 తేది ఉదయం ఆత్మకూరు, మధ్యాహ్నం నెల్లూరు; లక్ష్మిపార్వతి సేనకు నెల్లూరు జిల్లా ప్రథమ సేనాధిపతి శ్రీ రావుల అంకయ్య గౌడ్ ఆమెకు సకల మర్యాదలూ చేయబోతున్నారు. తన జేబులో డబ్బుతో కొన్న బియ్యం, దుప్పట్లను ఆమె చేతుల మీదుగా వరద బాధితులకు పంచిపెట్టి, తరించ బోతున్నా రాయన. అల్ప సంతోషి. పాపం!

కేంద్ర కరెంట్ మంత్రి

కేంద్ర కరెంట్ మంత్రి శ్రీ వేణుగోపాలచారి 5 తేది రాత్రి నెల్లూరు వచ్చి; వరద పీడిత ప్రాంతాలు తిరిగి 6 తేది రాత్రి మద్రాసు వెళ్లారు.

వరద పీడిత జిల్లాగా నెల్లూరుకు గుర్తింపు

నెల్లూరు జిల్లాను వరద పీడిత ప్రాంతంగా గుర్తించింది రాష్ట్ర ప్రభుత్వం. అన్ని మండలాలకూ ఈ గుర్తింపు వర్తింప జేశారు. ఈ ప్రకటన వల్ల జిల్లాలో భూమి శిస్తు, నీటితీరువా, పంట రుణాలు వాయిదా పడతాయి. వాణిజ్య బ్యాంకులకు కట్టవలసిన అప్పులు కూడా రీషెడ్యూల్ చేస్తారు. ఇందు కోసం ఎమ్మార్వోల నుంచి పంట నష్టం సర్టిఫికెట్ పొందవలసి వుంటుంది. పంట దిగుబడి మూడింట ఒక వంతు కంటె తక్కువగా వుందని ఎమ్మార్వో సర్టిఫికెట్ ఇస్తే, అప్పులు వాయిదా పడతాయి.

వరద "బాధితుడు"

వరదలు, వెల్లువలు వస్తే పిడబ్ల్యుడి అధికార్లకు పండగ. శవాలను పీక్కుతినే రాబందులకు, వారికి పెద్ద తేడా వుండదు. గండ్లు పడిన చెరువులు, కాలువల పేర్లతో దొంగ బిల్లులు సృష్టించి ఎంతెంత దిగమింగుదామా అని కాచుకొని వుంటారు.

గూడూరు పిడబ్ల్యుడి ఎఇ శ్రీ ఎం. శిఖామణి ఇటువంటి రాబందుల గుంపులో ఒకడు; కొమ్మనేటూరు చెరువుకు మొన్నటి వరదకు గండి పడిందని; దాన్ని పూడ్చించామని రికార్డు సృష్టించారట. అతడి ఖర్మకాలి కలెక్టర్ డాక్టర్ డి. సాంబశివ రావు ఆ చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు. విచారిస్తే, అసలా ఎఇ ఆ చెరువు ముఖం చూచిన పాపానే పోలేదని తేలిందట. కడుపు మండి పోయి, అక్కడి కక్కడే అతడి సస్పెన్షన్‌కు ఉత్తర్వు డిక్టేట్ చేశారు.



మంచిని పెంచి
మమతను పంచిన
మా మామ
ఎన్. కాశీనాథరావు
కన్పించని లోకాలకు
చెప్పా చెయ్యకుండా
వెళ్లిపోయిన నిజం
మింగుడు పడడమే లేదు.

తండ్రిని మించిన తండ్రిగా
సలహాలిచ్చి, ఆదరించి
నా అభివృద్ధిని కాంక్షించి
నాకు పెద్ద దిక్కుగా వుండి
ధైర్యం చెప్పుండిన ఆయన
ఇక లేరంటే
పట్టెడు దిగులుతో గుండె
బరువెక్కి పోతూ వుంది!
ఆయన్ను ఎప్పటికీ
మరువలేను, మనసు
నుంచి స్మృతి చెరపలేను.

— డి. వసంత మాధవరావు
ఆలిండియా రేడియో విలేఖరి, నెల్లూరు

జిల్లాలో ఇటువంటి శిఖామణులు కోకొల్లలు; కలెక్టర్ ఓపిక చేసుకొని తిరగాలే కాని, సస్పెన్షన్ల సంఖ్యలో గిన్నీస్ రికార్డు నెల కొల్పవచ్చు.

బ్లూఫిలింలు

ఎస్పి శ్రీ పూర్ణచంద్ర రావు గారికి పున్నట్లుండి బ్లూ ఫిలింల పైకి మనసు మళ్లి నట్లుంది. ఆలోచన వచ్చిందే తడవు, జిల్లా అంతా ఒకేసారి పోలీసులను పంపి దాడులు జరిపించారు. 17 వీడియో షాపుల్లో 87 ఫిలింలు దొరికాయి. నెల్లూరు, గూడూరుల లోనే కాదు – ఉదయగిరి, వింజమూరు వంటి వెనుక బడిన గ్రామాలలోనూ బ్లూఫిలింలు దొరికాయట. ఎస్పి గారి దెబ్బకు వీడియో షాపు యజమానులు అదిరి పోయారు.

వరద నష్టం 106 కోట్లు

జిల్లా వ్యాప్తంగా మొన్నటి వరదలకు జరిగిన నష్టం 106 కోట్లు వుంటుందని అంచనా వేశారు. అన్నిటి కంటే పిడబ్ల్యుడి చెరువులకు అధిక నష్టం – అంచనా విలువ 22 కోట్లు. అన్ని చెరువులు, ...లకు కలిసి 1103 గండ్లు పడ్డాయట. పంట నష్టం 29 కోట్లు. పంచాయితీ రాజ్ చెరువులు, రోడ్లకు 21 కోట్లు; ఆర్ అండ్ బి రోడ్లు, కల్వర్టులకు 16 కోట్లు; విద్యుత్ శాఖకు 12 కోట్లు, మునిసిపాలిటీలకు 3 కోట్లు నష్టం వచ్చిందని లెక్క తేల్చారు. అప్పటి వరకు ప్రభుత్వం రెండు కోట్లా 20 లక్షలు విడుదల చేసింది.

వరద నిధులతో ఎమ్మెల్యేల గృహాలంకరణ

నెల్లూరు మునిసిపాలిటీకి ప్రభుత్వం కేటాయించిన వరద నిధులను ఎమ్మెల్యేలు తమ తాత ముల్లెలుగా భావిస్తు నట్లున్నారు. మొదటి విడతగా నెల్లూరు టౌన్‌కు 18 పనులకు 75 లక్షలు విడుదల చేస్తే – అందులో పెద్ద మొత్తాన్ని ఇద్దరు ఎమ్మెల్యేలు తమ ఇళ్ల అందం పెంచుకోవ దానికి గుంజుక పోయారు. ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ కంభం విజయ రామిరెడ్డికి ఆర్‌టిసి బస్టాండు దగ్గర స్వంత ఇల్లు వుంది. పెద్దగా రాకపోకలు లేని వీధి అది. వరద నిధులు విడుదల కాగానే తన వీధికి సిమెంట్ రోడ్డు వేయించేస్తున్నా డాయన; ఆత్మకూరు ఎమ్మెల్యే శ్రీ లక్ష్మయ్య నాయుడు వుండేది బాడుగ ఇంట్లో; అయినా ఆయన ప్రీత్యర్థం ఆయనుండే వీధికి 10 లక్షలు మంజూరు చేశారు.

ఏమిటీ దుబారా? టౌన్‌లో ఎమ్మెల్యేల ఇళ్లకు అలంకారాలు చేయడానికా వరద నిధులు ఇచ్చింది? మిగతా ప్రాంతాలలోని వారు ప్రజలు కారా? అధికారులు దీనికెట్లా సమ్మతించా "రో? మునిసిపల్ ఛైర్మన్ ఎందుకు నిరసన తెల్పలేదు? అసలు ఎన్నికైన మునిసిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు వున్నప్పుడు టౌన్‌లోని పనులపై ఎమ్మెల్యేల రబాయింపు, అధికార్ల పెత్తనం ఏమిటి? వారెందుకు ప్రతిఘటించడం లేదు?

అప్పటికైనా మించి పోయింది లేదు – ఎమ్మెల్యేలు తమ తప్పు తెలుసుకొని స్వచ్ఛందంగా ఈ దుబారాను వదలు కొంటే ప్రజలు సంతోషిస్తారు.

జిప ఛైర్మన్‌ను అదుపు చేసేవారే లేరా?

టీచర్ల బదలీలు వేలం పెట్టి దోచుకుంటున్నారని ప్రాప్తి – నాలుక పెరిగేసు కున్నారు జిప ఛైర్మన్ డాక్టర్ నాగభూషణమ్మ. కాని ఆమె బుద్ధి మాత్రం మారలేదు. కొత్తగా జరిగిన టీచర్ల నియమకాలలో మండలాల వారీ కేటాయింపు అధికారం ఛైర్మన్‌కు ఇచ్చింది ప్రభుత్వం. దానితో ఆమె పంట పండింది. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క రేటు పెట్టి బహిరంగంగా, కూరగాయలు అమ్మినట్లు అమ్ము తున్నారు – పోస్టింగ్ ఉత్తర్వులను నెల్లూరు టౌన్ అయితే 20 వేలు; వెంకటా చలం, ఇందుకూరు పేట, తోటపల్లి గూడూరు, బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు, కొడవలూరు మండలాలలో పోస్టింగులైతే 15 వేలు; స్థానికులకు వారి వారి మండలాలలో లేదా ఇరుగు పొరుగు మండలాలలో అయితే రూ.10 వేలు; మరీ ఇచ్చుకోలేని వారైతే – కొంచెం దూరంగా మనుబోలు, పొదలకూరు వంటి మండలాలలో వేసి రూ.5 వేలు లెక్కన దండు తున్నారు. ఆమె గల్లా పెట్టె కరెన్సీ నోట్లతో గలగల లాడుతూంది. అప్పటికి 50 లక్షలకు పైన దండినట్లు వినికిడి. చేతిలో కాసులు లేని వారికి ఉదయగిరి, సీతారామ పురం వంటి మండలాలలో ద్వీపాంతర వాస శిక్ష విధిస్తున్నారు. చాలా అసహ్యంగా, అన్యాయంగా వుంది ఛైర్మన్ ధోరణి. తెలుగు దేశం పార్టీ అవినీతిపై యుద్ధం చేస్తుందని అది పనిగా డబ్బా వాయించుకొనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకీ విషయంలో ఈ వేలం పాటను సమ్మతిస్తున్నారో అర్థమే కావడం లేదు.

నాగభూషణమ్మ గారు విమర్శలను, అధికార్ల అభ్యంతరాలను లెక్క పెట్టడమే లేదట. "మా ఇష్టం వచ్చిన వారికి పోయి చెప్పుకోండి; నేను డాక్టర్‌గా నా ప్రాక్టీసు వదిలేసి ఈ పదవిలోకి వచ్చాను; రేపే పదవిపోతే నా పేషెంట్ చూచేవారు వుందరు; నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అని దబాయిస్తున్నారట ఆమె.

తెలుగు దేశం ఎమ్మెల్యేలు ఏ ముఖం పెట్టుకొని ఆమె దగ్గరకు వెళ్తారు – తమ పార్టీలో ఇంత పచ్చి దోపిడీ జరుగు తున్నప్పుడు? దాన్ని తాము ఆపలేక పోయినప్పుడు? ఛీ. ఛీ. రాజకీయాలు ఎంత రోత పట్టిపోతున్నా యండి!

కూరగాయల మార్కెట్– సిపిఎం దౌర్జన్యం!

నెల్లూరులో కొత్తగా కట్టిన కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులకు అంగళ్ల కేటాయింపు తమకు నచ్చిన వారికి, తాము ఇష్టపడిన వారికి తమంతకు తాముగానే జరిపిం చేస్తున్నారట సిపిఎం వ్యాపారులు. మార్కెట్‌లో పార్టీ ప్రతినిధి శ్రీ పి. నాగేశ్వర రావు దౌర్జన్యంగా అంగళ్లకు నంబర్లు వ్రాసి, 134 మంది చిన్న వ్యాపారులకు పంచి పెట్టారట. అధికార్లను ప్రక్కకు త్రోసేస్తున్నారట. ఈ కేటాయింపులో పెద్ద మొత్తం డబ్బు చేతులు మారుతున్నదని ఆరోపణ.

ఈ విషయంలో ఫిర్యాదులు చాలానే వస్తున్నాయి; నిజానిజాలు విచారించి పైవారం వివరంగా ప్రచురిస్తాం.

మరణాలు

నెల్లూరు మునిసిపల్ రిటైర్డ్ రెవిన్యూ ఇన్స్‌పెక్టరు, ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు, మండపాల వీధి ఆసం రాజకీయ ముఖ్యుడు శ్రీ నందిగిరి కాశీనాథ రావు 3 తేది హఠాత్తుగా మరణించారు. ఉదయం 11 గంటలకు కుర్చీలో కూర్చున్నవాడు అట్లానే తలవాల్చేశారట. అదృష్టవంతుడు.

కాశీనాథరావు మండపాల వీధిలోని రాఘవేంద్ర స్వామి దేవాలయంలో 35 సంవత్సరాలకు పైనుంచి ఆరాధనోత్సవాలు కారవ 7 పేటలో

నిర్మల డీలక్స్ వక్కపొడి
విజయదశమి సందర్భంగా
కిలోకి 100 గ్రాములు ఉచితం.
అడిగి తీసుకోండి.

CROWN-TV
దీపావళి పండుగ సందర్భముగా



కలర్ T.V లకు ఎక్స్ఛేంజి ఆఫర్ కూడా కలదు
నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు అధరైజ్డ్ డీలర్లు:
స్టీరియో సౌండ్స్ ట్రంక్‌రోడ్, నెల్లూరు.
ఫోన్: 25428 (S), 23885 (R)



ఎస్వీజీఎస్ కాలేజి స్థాపక దినోత్సవ సభలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ ఆనం వివేకానంద రెడ్డి, మునిసిపల్ వైస్ ఛైర్మన్ వి. దశరథ రామయ్య, కౌన్సిలర్ శ్రీమన్నారాయణ, కాలేజి కమిటీ సభ్యులు చంద్రమౌళి రెడ్డి, హైదర్

కొత్త మంత్రి

1 పేజీ తరువాత

చీటీ వ్రాసిచ్చి ఇంటికి పంపుతారే తప్ప; కొలువు నుంచి తప్పించ డానికి వేరే కారణం కన్పించడం లేదు.

ఈ పరిస్థితిలో కొత్త మంత్రి ఎందుకు వస్తాడన్నది చర్చించాల్సిన విషయం. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలనే ఆలోచన చంద్రబాబు మదిలో మెదలు తుంటేనే ఆ చర్చకు ఆస్కారం.

చంద్రబాబు మనసులో వుందో లేదో మనకైతే తెలియదు కాని, దిన పత్రికలు మాత్రం ఆయన పేరును పూరర గొట్టేస్తున్నాయి. హైదరాబాదు విలేఖరులూ అదే పనిగా వ్రాస్తున్నారు. రాజకీయాలలో ఇటువంటి ప్రచారాల వల్ల నష్టం తప్ప, లాభం వుండదు. చంద్రబాబు పత్రికలలో పేర్లు చూసి పదవు లివ్వరు కదా?

అయితే చంద్రమోహన రెడ్డికి రాష్ట్ర మంత్రి వర్గంలోని పలువురు సీనియర్లు, జిల్లా ఎమ్మెల్యేలలో అధిక భాగం మద్దతు లభిస్తున్నట్లు వుంది. ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ ఎటూ జరగదు కాబట్టి, ఈ చర్చ మరొకసారి చేసుకుందాం!

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ తరువాత

నిర్వహిస్తున్న భర్తరు; స్నేహశీలి.

* * *

మమతా నర్సింగ్ హోం అధినేత శ్రీ శ్రీహరిరెడ్డి బావమరిది శ్రీ పి. చంద్రశేఖర్ రెడ్డి (55) అమెరికాలో బంధువుల ఇంట హృద్రోగంతో హఠాత్తుగా మరణించారు. ఆయన కోవూరు పిడబ్ల్యుడిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు.

హైదరాబాదు

రెండవ పేజీ తరువాత

ప్రారంభించిన ఆఫీసులను రాత్రికి రాత్రి మూసిపారేసి, బొంబాయి వంటి దూర ప్రాంతం నగరాలకు వలస వెళ్తున్నారు. అక్కడ ఒక చిన్న గది అద్దెకు తీసుకొని, బోర్డు కట్టడమే వీరి ఆఫీసు మార్పు. షేర్ హోల్డర్లు ఆఫీసులకు వచ్చి సమస్యలు సృష్టించ కుండా, దూరంగా వెళ్లిపోవడం; కంపెనీ మూసేశారనే మాట రాకుండా నామకార్థపు ఆఫీసు నడపడం ఈ మార్పు వుద్దేశ్యం.

ఇటువంటి కంపెనీలలో గ్లోబల్ ఎగ్జిబిషన్స్ ఒకటి. వీరి షేర్లు చెత్త కాగితాల సమానంగా మారి పోయాయి. వీరి కార్యాలయం బొంబాయికి మార్చారు. కామాక్షి హౌసింగ్ ఆఫీసూ బొంబాయికే మారింది. ఎస్కెఆర్ కెమికల్స్, ఎస్ఎస్ ఆర్గానిక్స్, కాకతీయ టెక్స్‌టైల్స్, యూనివర్సల్ ప్లాస్టిక్స్ కంపెనీలు తమ కార్యాలయాలను కడప, మెదక్, నల్గొండ, గుంటూరులకు మార్చారు.

వీటిలో చాలా మంది కనీసం తమ కంపెనీల ఆడిటెడ్ లేదా అన్ ఆడిటెడ్ రిపోర్టులనూ పంపడం లేదు. వీరిని రిజిష్టర్ ఆఫ్ కంపెనీల సంస్థ కాని; కంపెనీ లాబోర్డు కాని ఏమీ చేయలేకున్నాయి. ఇటువంటి కంపెనీల వల్లనే షేర్ మార్కెట్ కుప్ప కూలి పోతున్నది. ఇటువంటి కంపెనీలలో కనీసం 25 వేల కోట్ల రూపాయల వరకు ప్రజలు నష్టపోయి వుంటారని అంచనా.

ప్రకృతి పగ

1 పేజీ తరువాత

ఒంగోలు, రాయలసీమ జిల్లాలను తీవ్రారు చేసిన వరద బీభత్సం నుంచి రాష్ట్రం ఇంకా తేరుకొన పడక ముందే ఈ పిడుగుద్దు పడడం విషాద పరిస్థితి. ఈ నష్టం నుంచి, ఈ కష్టం నుంచి కోలుకోవ డానికి ఆ అభాగ్య జనానికి ఎన్నేళ్లు పడుతుందో వూహించలేము.

1977లో — ఇరవయ్యేళ్ల నాడు — దివిసీమలో ఉప్పెన వస్తే 10 వేల మంది ప్రాణాలు పోగొట్టు కున్నారు. అంతటి దారుణ అనుభవం చవి చూచిన తర్వాత కూడా తీర ప్రాంతాలను ప్రకృతి ప్రకోపాల నుంచి రక్షించే శాశ్వత చర్యలు చేపట్ట లేకపోవడం మన ప్రభుత్వాల వైఫల్యం. తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడల్లా వందలు, వేల సంఖ్యలో జనం నిస్సహాయంగా నేలకొరిగి పోవడాన్ని నివారించ లేకపోవడం మానవ వైఫల్యం. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో ప్రగతి సాధించానని గర్వపడే మనిషి ప్రకృతి బలం ముందు ఎంతటి పిపీలిక సమానుడో ఇటువంటి దుర్ఘటనలు ఎత్తి చూపుతుంటాయి.

గోదావరి ఆంధ్ర ప్రజలను కల్లోల పరచిన ఈ విషాద సమయంలో ప్రతి ఆంధ్రుడూ వారికి అండగా నిలవడం అవసరం. ముఖ్యమంత్రి చెప్పినట్లు ఇది జాతీయ విపత్తు, జాతి యావత్తూ చేయూత నందించ వలసిన ఆపద.

జనవాణి

3 వ పేజీ తరువాత

నాయకులు కష్టపడ్డారు

వర్ష రుతువు టౌన్‌లో ఒక కురుపు కురిపించింది. జన జీవనం అస్తవ్యస్తమై పోయింది. ఎల్లప్పుడూ తెల్లని దుస్తుల్లో తళతళ లాడి పోతుండే నాయకులు ప్రజలను పలకరించను బాగా కష్టపడ్డారు. బురద నీళ్లల్లో నడిచి వెళ్లి ప్రజలకు అన్ని రకాలుగా అండగా నిలబడ్డారు. మునిసిపాలిటీ ప్రజలకు బ్రెడ్ బిళ్లలు పంపకం చేస్తామని మైకులో ఘనంగా ప్రకటించి, పంపిణీ చేయక పోవడం అన్యాయం.

నెల్లూరు గునుపాటి వేణుగోపాల్

డిస్ట్రిక్ట్ మున్సిఫ్ వారి కోర్టు,
ఆత్మకూరు

O.S. No. 102/96

సిండికేటు బ్యాంకు,
సీతారామపురం ... వాది

Vs.

పూసల యలమంద &
another ... ప్రతివాదులు

NOTICE TO: Pusala Yalamanda, son of Seshaiah, Davisettipalli Post & Village, Seetharamapuram Mandal, Nellore District .. అనువారికి

మీ మీద సీతారామ పురం సిండికేటు బ్యాంకు వారు తమకు రావలసిన బాకీ నిమిత్తమై పై కోర్టులో దావా వేసి ఉన్నారు. సదరు దావా మీకు నోటీసు నిమిత్తమై 21.11.96 తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున 21.11.96 తేదిన ఉదయం 10 గంటలకు పై కోర్టులో మీరు కాని మీ తరపు న్యాయవాది కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించ బడును.

యక్కల రవీంద్రనాథ్ బాబు
వారి తరపు న్యాయవాది

ఉత్తరక్రియలు



మా తల్లి


శ్రీమతి బోగాల అంకమ్మగారు

2.11.96 తేది శనివారం రాత్రి 7.00 గంటలకు స్వర్గస్థులైనారు.
14.11.96 తేది గురువారం పెద్దకర్మ నెల్లూరు, పొగతోటలోని మా స్వగృహము నందు జరుగును. కాన తెలియజేయడమైనది.

బోగాల గంగాధర రెడ్డి
మాజీ మునిసిపల్ కౌన్సిలర్

శ్రద్ధాంజలి

మా తండ్రి



1946 -- 1996

జిలుమూడి రామరెడ్డి గారు

దువ్వూరు

29.10.96 తేది మంగళవారం స్వర్గస్థులైరి.
వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ
14.11.96 తేది బేస్తవారం పెద్దకర్మ
దువ్వూరులోని మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

— జిలుమూడి అశోక్ కుమార్ రెడ్డి

గడ్డిలో కూడా సొగసుదనం చూసిన సరస కవితా కళామర్మజ్ఞుడు

దువ్వూరు రామిరెడ్డి

(జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

"నమ్ముక కర్షక పక్షపాతి యని నిందా వాక్యముల్ పల్కరే" అని కవికోకిల దువ్వూరి రామిరెడ్డి వాపోయ్యారు. ఈ 'నింద'లో కొంత నిజం లేకపోలేదు; కాకుంటే ఆయన తలలో ఈ సందేహం తలచూపి వుండదు; కాని రైతు పట్ల వల పక్షం అనేది పాక్షిక సత్యం మాత్రమే. అంతకంటే పల్లీయ ప్రకృతి సౌందర్య దిదృక్ష ఆయనలో మెండు.

నాగరక విజ్ఞానాన్ని ఒంట బట్టించు కొన్నప్పటికీ, ఆయన చూపు ఎప్పుడూ పొలాల పైనే; నిష్కల్మషమూ, నిరాడంబరమూ అయిన పల్లీయ జనజీవన సంస్కృతిపై మక్కువ పెంచుకొని, దాన్ని పూర్తిగా మచ్చిక చేసుకొన్నారు. స్వచ్ఛమైన తన హృదయ విపంచిని దానికి అనుగుణంగా శ్రుతి చేసుకొని అచ్చమైన కవిత్వాన్ని పలికించారు.

వార్షుకాభ్రములను – వీక్షించి ఉద్విత్తచిత్రై నెమ్మితో పురివిప్పి నాట్య మాడారు; తమ పసిడి కాంతుల్ని నల్గదలా పరుచు కొంటూ, వంగి వయ్యారాలు పోతున్న వరి వెన్నులతో కొంగుముళ్లు వేసుకొని వరి గంగ స్నానాలు చేశారు. కడకు అందరూ తృణీకరించే తృణంలో గూడ నిండి నిగూఢంగా ఉన్న సౌకుమార్యాన్ని, సొగసు దనాన్ని నేర్పుతో చూడ గలిగిన సరస కవితా కళా మర్మజ్ఞుడు రామిరెడ్డి.

'గరిక' రామిరెడ్డి గారు రాసిన ఖండ కృతి; సామాన్యుల దృష్టిలో చిందర వందరగా, అబందరగా చేలగట్లపై పెరిగే తృణం; అందరి అలక్ష్యానికి గురై కాళ్లా చేతులా తావులకు, ఆకుల్లకు లోనయ్యేది; కడకు పశువులు కూడ తొక్కుతూ బొక్కులాడే పరక – 'గరిక'; అది రామిరెడ్డి కంటబడి కవితా వస్తువైంది; మంజరీ ద్విపదలో మంజులంగా సాగిన రచన –

"దారి కోవల త్రేవ దసరాదు గరిక
యెంత మెత్తందన మెంతటి ప్రోది
యెంత క్రొత్తందన మిగురొత్త నీవు
మొన్నగా గురిసిన ముత్యాల బడికి
మురిపాల గుబురవై పెరుగుచున్నావు.
దైవ సృష్టిని నీకు తావెందు గలదు
నేనును నీవైన నెనరూ నియుందు
ఎను నీవైతి వో ఎవరికి దెలియుం
మున్ను గతించి పుట్టు పులందు
ఈవునే నాదువో యెవరె దుంగుదురు
రాబోవు జన్మాల రాకపోకలకు."

ఏర్చి కూర్చిన మంచి ముత్యాల వంటి తెలుగు మాటల వెలుగులో గరిక గరికలు వహించిన గరిక కళ్లకు కట్టినట్లుంది. పూర్వ పునర్జన్మల ఊసులతో తనకూ గరికకు గల బంధాన్ని చాటుతూ, దైవ సృష్టి సర్వమూ ప్రేమ మయమే నంటున్నారు కవి; గహనమైన తాత్త్వ్యిక సత్యానికి కవిత్వపు తరుకు లద్ది కమనీయ భావాన్ని వ్యంజకం చెయ్యడం విశేషం.

> **పాకాల వెంకటకృష్ణయ్య,**
> **ఎం.ఎ.,**

కవి పలకరింతకు పులకరింతతో గరిక గొంతు సవరించుకొని 'గుసగు' చెబుతూ 'గునిసియాడు' తున్నదట.

"నీ యంద చందంబు నీ సంతసంబు
నందు బాల్గొన నాడెంద ముప్పొంగు
పంచ వన్నె మునుంగు వలిపంబు
క్రింద
నొకవేళ నిరువురు మొకరమే
యేమో!"

"ఏకోఅహం బహుస్యాం –" అంతటా వెలిగే పరంజ్యోతి ఒక్కటే అని ధ్వని. కవి గరికతో ఊసు లాడింది. గరిక "గునిసి యాడుతూ గుసగుస మన్నదీ దీన్ని గురించే.

రామిరెడ్డి ప్రాచీనులలో నవ్యుడు; నవ్యులలో ప్రాచీనుడు. ఆయనకు పాత పద్ధతుల పైన మక్కువ ఎక్కువ; అయినా కొత్త పోకడలను కల్పించి మెప్పించాడు. మరొక విశేష మేమిటంటే – ఆయనలో సౌందర్య దిదృక్ష ఎంత దండిగా ఉందో, సమాజ శ్రేయః కాంక్ష అంతే నిండుగా వుంది. ఈ మహదాశయాన్ని ఆయన రాసిన 'భవిష్య ద్దర్శనం'లో దర్శించ వచ్చు.

"భవిష్య ద్దర్శనము"లో ఒక స్వాప్నికుడు (Visionary)గా దర్శన మిస్తాడు. ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవే ఆశయాలు; దిగి వచ్చి నేల మీద నడయాడటం వాటికి చేతగాని పని. చాల మంది స్వాప్నికులు తమది స్వాప్నికత అంటే ఒప్పుకోరు. రామిరెడ్డి వాదానికి దిగకుండా వెంటనే అంగీకరిస్తారు.

"అది సత్యమే యైన ఆశ్చర్యకరము – అది కలయే యైన ఆనంద మయము" అంటారు.

ప్రారంభంలో రామిరెడ్డి తన కావ్య వస్తువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించు కొంటారు.

"సంజె ముత్తైదువ సరిగ వలిపంబు
వరి వెన్ను పాపలు పట్టి లాగంగ
వాత్సల్యమున పైకి పంగినే యనగ
చెంగావి నిగ్గులు చేలపై వలమె;

సందెపొద్దు నిగ్గులను ఇంత నవ్య నవీనముగా, రమణీయంగా వర్ణించిన వారెవరైనా ఉన్నారా?

కవికి ఇంట కాలు నిలువలేదు. సంజె కెంజాయల సొగసును తిలకించి పులకించి పోవాలనుకొని పొలం గట్టుకెళ్లి నిశ్చలంగా కూర్చుంటాడు.

"నగము జాగ్రదవస్థ, నగము స్వప్నమున" భావిస్తూ నెట్టుపై కూర్చున్న కవికి ఇంద్ర జాలంలా ఎదుట కనబడిన దృశ్యం ...

"రారాజు క్రొంబచ్చ రాగద్దె దిగ్గి
అందరితో బాటె అవని కూర్చుండె
పనిపాటు లేనట్టి బంటు సిపాయి
త్రుప్పు పట్టిన కత్తి తుంటిపై రాయు
తన పూర్వ జయములు తలపోయు
చుండె;

రారాజు – అంటే కుబేరుడు శ్రీమంతులకు ప్రతీక; సింహాసనం దిగి కటిక నేలపై కూర్చున్నాడు. సర్వత్రా శాంతి కాంతు లీను తున్నప్పుడు సిపాయి కత్తికి పనిలేదు – ఆతని తుంటిని రాసుకోవడం తప్ప.

"బురద చిట్టలు పర్ణ పుట్టముల కాపు
వర్తించె నృప పరివారంబు గలసి
కూలినాలి యొనర్చి కుడుచు నిరుపేద
యజమాని సరిబంతి నాసీనుడయ్యె;
"సకల మానవజాతి సంతతులు
– కుల
వర్ణ భేదంబుల పాటింప బోక
యొక్క కడుపున బుట్టి యొక
చన్నుబాలు
త్రావిన రీతి సౌందర్యంబు గలిగి"

అన్యోన్య సహాయ మర్థించు కొంటూన్నారట. ఇంతలో...

"స్ఫటిక పాత్రంబున శాంత్యాస
వంబు
ధర్మ దేవత తెచ్చి తనిపె నందరిని
ఏక కుటుంబమై యీ ప్రపంచంబు
స్వర్గంబు భూమిపై స్థాపించ బడియె!

ఇదీ – రామిరెడ్డి సగం జాగ్రదవస్థలో సగం స్వప్నముగా కన్న దృశ్యం. ఈ స్వాప్నికత వల్లనేమో అభ్యుదయ కవులు రామిరెడ్డిని అక్కున చేర్చుకో లేకపోయ్యారు. అయితే శ్రీశ్రీలో ఈ స్వాప్నికత లేదా? 'జగన్నాథ చక్రాలను' భూమార్గం పట్టిస్తాననడం

కొరవ 10 పేజీలో

మాటలతో ఆట – 27 సమాధానాలు

అడ్డం: 1.ముగ్గ 2.సరా 3.ఉగ్గు 4.చెంప 5.తుష్టి 6.దర్పం 7.లొట్టి 8.ముంత 9.నేత్ర 10.పొచ్చు 11. రండు 13.అష్టం 14.వెల్లు 15.దారి 16.విలు 17.కష్టం 18.అచ్చం 19.కోయ 20.పాపము 21.వెన్న 22. తాపం 23.మరుత్తు 24.వల 25.చిరు 26.పరుడు 28.పారి 29.మేటి 30.మగడు 31.నారం 32.దావు 33.కానరు 34.పుణ్యం 35.రమణి 37.కారివ 38.గిత్త 40.మసక 41.ముట్టడి 42.దమనం 43.కూరలు 44.తావి **నిలువు:** 1.ముష్టి 2.సర్పం 3.[illegible] 4.చెంత 5.తుది 6.దత్త 7.లొచ్చు 8.ముందు 9.నష్టం 10.పొల్లు 11.కంకి 12.తలుము 13.అష్టం 14.విచ్చం 15.దాయ 16.విపత్తు 17.కర్త 18.అస్స 19.కోపం 20.పాడుడు 21.వెల 22.తారు 23.మరుడు 24.వడి 25.చిటి 26.పగరు 27.మరం 28.పాతర 29.మెప్పు 30.మసవ 31.వాణ్యం 32.దాణి 33.కారిక 34.పుత్రతి 36.మగువ 37.కానరు 38.గిట్టలు 39.పల్లవి

సరియైన సమాధానాలు పంపినవారు: వెల్లంపల్లి వెంకట సుధాకర్, నెల్లూరు; పులుగుండ్ల శ్రీనివాసులు, నెల్లూరు; గాదిరాజు శిరీష, చిత్తూరు; ఎవి సుబ్బారావు, వాయుడుపేట; ఆరిపిరాల ఆనంద బాబు, సిద్ధిగుంటపాళెం, వాకాడు; గుమ్మడి భోగీశ్వరం, కోట; కొలిమిపల్లి హరిత, నెల్లూరు; ఓ. సరస్వతి, ముత్తుకూరు; ఎ. కళ్యాణి, నెల్లూరు; **విజేత:** వెంకట సుధాకర్.

మాటలతో ఆట – 29

	1	2		3			4	5		6	
7						8					
9			10		11				12	13	
		14						15			
	16				17		18				19
20				21			22			23	
		24	25			26			27		
	28				29			30			31
32				33			34			35	
			36		37			38	39		
		40			41		42		43		44
	45			46			47				

అడ్డం:

1. గుడి (5)
4. అర్థాలలో ఊగే నిద్ర (2)
6. పారం (2)
7. దక్షిణాదిన ఒక నది (3)
8. వేవవేళ్ళ (3)
9. పిసుగు (2)
11. అంజనేయస్వామి (3)
12. చి.జె.పి గుర్తు (3)
14. కొండమల్లె; కోయిల పనుపా-కు అన్నాడు పోతన (3)
15. అచ్చతెలుగులో పద్యపాది (3)
16. కుదుము కాదు; అపద (3)
17. గేయమురాదు దెబ్బ (3)
20. కత్తి లేనిది (3)
21. చేతు (2)
22. తప్పు కాదు; మినహా (2)
23. వాటుపురం రైస్‌కోటు (2)
24. అయ్యో! (3)
26. చిన్న ఏరు (2)
27. వేడికాదు ప్రార్థన (2)
28. లయాను గుణమైన గుర్రం నడక (3)
29. తెలుగోడలో కుద్యం (2)
30. ఒగు కానిది (2)
32. యుద్ధం (3)
33. దాణం (2)
34. ఇప్పుడు (2)
35. పాండురాజు భార్య (2)
36. రాపాడిలో న్యాయం (2)
38. గగులిపాటులో మొదటి మూడు (3)
40. గీత (2)
41. వర్గు తెలియని ఆవేశం (3)
43. సంపద చెల్లాచెదురు (3)
45. మారుతిలో కష్టం (2)
46. పంటకాదు తగాదా (2)
47. భూమి (3)

నిలువు:

1. రాజాభార్య (3)
2. సహారిలో నీరు (2)
3. నివాసి (2)
4. జగడం (3)
5. లేత; -నిద్ర (2)
6. గాలు చేను కలిస్తే మూత్రము (4)
7. వాయసం (3)
8. ఊర్లో ఉప్పరాయి, అరచిలో చెట్టురాయి కలిస్తే? (4)
10. కాలకూటములో సగం ఉంది (3)
12. మట్టిగ చిలక పనిముట్టు (3)
13. చేను (2)
14. వినాయకుడి ఫలహారం (3)
16. స్వేచ్ఛను విడగొట్టండి; కోరిక తగుల్తుంది (2)
17. గోపురాదు; అమ్మవారికి బలి (2)
18. ముప్పు తప్పకలో మొరటు (2)
19. ధరకారు పణుకు (2)
20. స్వయంకృతంలో మొదటి రెండు (2)
21. చెట్టపై పట్టు (2)
23. పక్షి ఇల్లు (2)
24. సమయం (3)
25. చూచు (2)
26. ఊరు (2)
27. తెల్లవారిజాము (2)
28. కంటిజబ్బు (3)
29. ఆగం (2)
30. ఆర్ద్ర (3)
31. కొండ (2)
32. దయ (3)
33. పకోడిలో పక్షి(3)
35. వాత్సల్యం (3)
36. శ్రమ (2)
37. వర్షం (2)
39. చెవిలో మురికి (3)
40. పాట (2)
41. దినం (2)
42. దుర్వాసన (2)
44. పశువులు గర్భధారణ (2)

మాటలతో ఆట – 26 సమాధానాలు

అడం: 1.ఊహ 2.చెత 3.రాయి 4.వెల్లా 5.ఉత 6.మాత 7.వాత 8.కత 9.భవి 10.భుక్కు 11.చెన్ను 13.కవా 14.జాబం 15.వల్లి 16.రాత్రి 17.తరం 18.పక్కి 19.మాన్యం 21.కోశం 22.పిత 24.పదిన 26.సిన 27.సాలం 28.దవ్వు 29.వరాహము 30.ధని 31.బ్రని 32.బూత 33.చర్యం 34.తోలు 35.పేవా 36.త్రాత 37.హాలు 38.సిరం 39.విసం 41.చెర 42.కవాటం 43.మరత 44.తిట్టు **నిలువు:** 1.ఊత 2.చెత 3.రాత 4.చెత 5.ఉహా 6.మాని 7.వాక్కు 8.కన్ను 9.భవాని 10.భుజం 11.చెల్లి 12.రాత్రి 13.కరము 14.బచ్చు 15.వక్కి 16.ధాన్యం 17.తరణి 18.పికం 19.మారత 20.గాది 22.పిన 23.చెలిమి 24.వచ్చు 25.నవత 26.సుము 27.సాని 28.దమ 30.ధర్మం 31.బ్రటి 32.బూవా 33.చక్రం 34.తోలు 35.సిరంటం 36.త్రాసం 37.హారతి 38.సివా 39.విలు 40.సిర

సరైన సమాధానాలు పంపినవారు: పక్కలంక ఉమా మహేశ్వర, తిరుపతి; బి. నిర్మల, నెల్లూరు; సిహెచ్ శ్రీనివాసులు, మిర్యాలగూడ, సికింద్రాబాదు; వాస్తు సతీష్ చంద్ర, నెల్లూరు; వాస్తు వరలక్ష్మి రామచంద్ర, నెల్లూరు; వాస్తు రఘుకుమార్, నెల్లూరు; శిఖా శారద, రామకృష్ణానగర్, మద్రాసు; **విజేత:** ఉమామహేశ్వర.

ఇళయరాజ విషాదస్మృతి

సంగీత దర్శకుడు ఇళయరాజా భవనంలో ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతుంటాయి. సినిమా రంగానికి చెందిన వారెందరో పాలుపుతూ వుంటారు. తన స్వగ్రామం నుంచి స్వచ్ఛమైన ఆవు నెయ్యి తెప్పించి, తొమ్మిది రకాల తీపి పదార్థాలు తయారు చేయించి పూజకు వచ్చిన వారందరికీ పంచు తుంటారాయన. కాని, మొన్నటి నవరాత్రి పూజ సందర్భాన ఆయన ముఖంలో సంతోషం లేదు. తీపి తినుబండారాలు కూడా తయారు చేయించలేదు. అందుకు కారణం ఆయనే చెప్పారు – "ఇటీవల మరణించిన మా తమ్ముడికి తీపి పదార్థాలంటే ఎంతో ఇష్టం. కాని, అతడికి మధుమేహ వ్యాధి; ఒక్క స్వీట్ అయినా ముట్టుకోడు. నీరసం చేయించిన స్వీట్స్ అంతా చూసి, 'అన్నయ్య ఎంతో ఇష్టం పెట్టి కావిస్తే చేయించాడు. కాని, ఒక్కి ముక్కయినా వేట్లో వేసుకునే అదృష్టం తమ్ముడైనే నాకి లేదు.' అని బాధగా అన్నారు. ఆ మరుమేహం వ్యాధి ముదిరి, చివరికి అతడ్ని బలిగొన్నది. అంచేత ఈ మారు ఒక్క స్వీట్ అయినా చేయించ లేదు." అని ఎంతో బాధపడుతూ చెప్పారు ఇళయరాజా. ఈయన త్వరలోనే మద్రాసులో ఒక సంగీత కళాశాల వెలకొల్పే ప్రయత్నంలో వున్నారు.

ఆఫ్రికన్ల దేశభక్తికి అర్జున్ ఆశ్చర్యం

అర్జున్ ఆగస్ట్ 15న అన్నించారు. ఆయన తండ్రి దేశభక్తుడు. అంచేత, అర్జున్ తన చేతి మీద భారత దేశం మ్యాప్ పచ్చ పొడిపించుకున్నారు. ఆయనిటీవల ఒక చిత్రం షూటింగ్‌కు ఆఫ్రికాకు వెళ్లారు. షూటింగ్ చూడడానికి చూడడానికి వచ్చారు. అప్పుడు అందరూ తమ చేతులమీద ఆఫ్రికా దేశం పచ్చ పొడిపించుకొని ఉన్నారు. ఈ మారు విస్తుపోవడం అర్జున్ వంతు అయింది.

మద్రాసు సినిమా వార్తలు

బాలు బస్సు డ్రైవింగ్

సినిమాల్లో ఎంత సహజత్వం ఉన్నా ఎక్కడో ఒకచోట కనపడిన, తప్పును ఎత్తి చూపే ప్రేక్షకులు ఎక్కువై పోయారు. అందువల్ల ప్రతి నటుడు కష్టపడి పనిచేసి వాటికి కనరత్నులు చేస్తున్నారు. ఇల్వాగా పాటలు పాడుకొంటూ కాలం గడుపు తున్న బాల సుబ్రహ్మణ్యంకు, అమితా బచ్చన్ కార్పొరేషన్ వారు తమిళంలో నిర్మిస్తున్న ఉల్లాసం చిత్రంతో తెరపైని కష్టాలు వచ్చి పడ్డాయి. ఎప్పటి ఈ చిత్రంలో సిటీ బస్సు డ్రైవర్ పాత్ర ఇచ్చారు. దీని కోసం ఆయన ఒక స్కూల్ బస్ ఎక్కి సీనియర్ డ్రైవర్ ద్వారా డ్రైవింగ్‌లోని లోతుపాటులు అధ్యయనస్తూ, విద్యార్థిగా మారిపోయారు. పచ్చిన అక్కడి అదిమ వాసులు అతడి చేతి మీద పచ్చపొడి పించుకున్న దేశ పటం చూసి, అచ్చెరు చెందారు. మర్నాడు వార్లంతా షూటింగ్ చూడడానికి వచ్చారు.



అమ్మ నా కొడుకు'లో సౌందర్య

అమితాబ్ చుట్టూ తెలుగు తారల గుంపు

దక్షిణాది భాషల్లో అమితాబ్ బచ్చన్ చిత్రాలు నిర్మిస్తుండడం వల్ల తరచు మద్రాసుకు వస్తున్నాడు. అతడ్ని కలుసుకోవడానికి చాలా మంది తారలు తహ తహ లాడుతున్నారు. ఆయన కంపెనీ చిత్రాలలో తమకు ఛాన్స్ ఇవ్వమని అడిగిన వారందరికీ "అలాగే, తర్వాత కబురు చేస్తా" అని చెప్పి పంపించేస్తున్నాడు అమితాబ్.

భామనే – సత్యభామనే

"అవ్వై షణ్ముఖి" అనే కమల హాసన్ నటించిన తమిళ చిత్రాన్ని ఎవిఎం బాలసుబ్రహ్మణ్యం తెలుగులో "భామనే – సత్యభామనే" పేరుతో విడుదల చేస్తున్నారు. దీనికి ఆంగ్ల మాతృక "మిసెస్ డౌట్‌ఫైర్" చిత్రం; అది చాలా మందిని ఆకర్షించింది గాని, దాన్ని కాపీ కొట్టే సాహసం ఇతరు లెవ్వరూ చేయలేక పోయారు. కమల హాసన్ ఒక మహిళగా ఈ చిత్రంలో కనిపించడం విశేషం.

అక్కినేని – ఎన్టీఆర్ రికార్డు

విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు డాక్టర్ నందమూరి తారక రామారావు పేరిట ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నెలకొల్పిన జాతీయ అవార్డును తొలిసారిగా నవంబర్ 1 తేదీ రాష్ట్రపతి చేతుల మీదుగా తెలుగులో మరో అగ్రనటుడు అక్కినేని నాగేశ్వర రావు అందు కొన్నారు. ఈ సభలో అక్కినేని ఉపన్యాసం పలువుర్ని ఆకట్టుకొన్నది. 'పొయినోళ్లు అందరూ మంచోళ్లు; వున్నవాళ్లు పొయినోళ్ల తీపి గురుతులు' అన్నట్లు నేను ఎన్టీఆర్‌కు తీపి గుర్తుగా నిలుస్తాను. ఎన్టీఆర్, నేను అనేక చిత్రాల్లో సోదరులుగా కలసి, మిలసి ఇరవై నటులుగా పాటి పడి వార్లం. ప్రపంచంలో ఏ ఇద్దరు సమనటులు చేయని విధంగా 15 చిత్రాల్లో కలసి పోరించి రికార్డు సృష్టించినట్లు చెప్పా రాయన. ఈ సభలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని 'కంప్యూటర్ మ్యాన్'గా అక్కినేని అభివర్ణించారు.

రెహమాన్ చెల్లెలు మధురగాయని

సాటిలేని సంగీత దర్శకుడని పేర్గాంచిన ఎఆర్ రెహమాన్ చెల్లెలు అస్రత్ చాలా మధురంగా పాడగలదు. కాని, రెహమాన్ ఏ చిత్రంలోనూ ఆమె చేత పాడించలేదు. అడిగితే, "నా చెల్లెలికి తొలిసారిగా పాడించే అవకాశాన్ని నేనెలా ఇస్తాను; ఇతరు లివరైనా అలా పాడిస్తే, ఆ తర్వాత నేను పాడిస్తాను," అన్నారు రెహమాన్. అది మ్యూజిక్ డైరక్టర్ దేవా చెవిలో పడింది. వెంటనే తాను సంగీత మిస్తున్న ఒక తమిళ చిత్రంలో ఆమె చేత పాడించారు. ఆక రెహమాన్ ఎప్పుడు పాడిస్తాడో!

మస్సూర్ ఆలీఖాన్ రికార్డు

తెలుగులో పలు చిత్రాల్లో విలన్‌గా నటించిన, తమిళ నటుడు మన్సూర్ అలీఖాన్ ఇటీవల ఒక రికార్డు సృష్టించాడు. 'గ్యాంగ్' చిత్రంలో హీరోగా నటించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, సంగీతం, స్టేబ్యాత్, ఛాయాగ్రహణం, పబ్లిసిటీ, ఫైట్స్, దర్శకత్వం బాధ్యతలు కూడా తానే చేపట్టి నందరినీ సృష్టించారు. ఈ చిత్రాన్ని తెలుగులోకి డబ్ చేస్తున్నారు. ఈ చిత్రంతో మన రాసరి నారాయణ రావు రికార్డులు తుడిచి పెట్టుక పోయే ప్రమాదం పచ్చి పడింది.

ఇన్‌కం ట్యాక్స్‌లో షారూఖ్ ఖాన్ నంబర్‌వన్

ఆదాయపన్ను చెల్లించే తారల్లో నెంబర్‌వన్

కోట్లాది రూపాయలు పారితోషికం తీసుకొంటున్నా ఉద్దీతారలు చెల్లించే ఆదాయపు పన్ను చాలా తక్కువగా వుంటుంది. కాని తాను తీసుకొనే పారితోషికాన్ని నిజాయితీగా చెప్పి ఆదాయ పన్ను చెల్లించి, దేశంలోని సినిమా తారల్లో నెంబర్ వన్‌గా నిలిచారు 'బాజీగర్' ఫేమ్ షారూఖ్ ఖాన్.

వారెవ్వా – మొగుడా" కృష్ణ

భార్య నుంచి అభినందనలు అందుకునే మంచి కార్యం భర్త ఏమి చేశాడన్నదే ఈ చిత్రంలోని అసక్తి రాయకమైన అంశం" అన్నారు కె. రంగా రావు. ఈయన దర్శకత్వం వహించే "వారెవ్వా – మొగుడా" చిత్రంలో కృష్ణ, ప్రేమ, వినీత, కోవై సరళ, బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, బాబూ మోహన్, వల్లభనేని జనార్దన్, బెనర్ లిగ్ శాస్త్రి, రువ్వాది మోహన్ పాత్రధారులు. కథ, మాటలు: వినయ్, సంగీతం: పండేనూతరం శ్రీనివాస్.

కోటి 10 లక్షలు చాలదన్న కమెడియన్

తెలుగులో హాస్యనటుడు బ్రహ్మానందంకు ఉన్న ఫాలోయింగ్‌ను మించిన క్రేజ్ తమిళంలో గౌండమణికి వుంది. ప్రస్తుతం ఆయన తమిళంలో క్షణం తీరికలేని పొట్టచెక్కలు చేసే హాస్యనటుడంటే అతిశయోక్తి కాదు. ఒక రోజుకు ఆయన కాల్‌షీట్ విలువ 3 లక్షలట. జెంటిల్‌మన్ చిత్రాన్ని తీసిన సంచలన దర్శకుడు శంకర్ గౌండమణి 80 రోజుల కాల్‌షీట్ అడిగి, కోటి 10 లక్షల ఆఫరిచ్చారట. మణి దీనికి తన రోజువారీ ఆదాయంతో పోల్చి నసిమిరి పటించనని తెల్చి చెప్పనరికి, ఆ దర్శకుడు అవాక్కై పోయ్యాడట. గౌండమణి 'సుది' అలా వుంది మరి!

అరగంటులో పాట వ్రాసిన సీతారాముడు

సినికవి ఆత్రేయ గారు బ్రతికున్న రోజుల్లో పాటలు వ్రాసేందుకు నిర్మాతల్ని యమ ఇబ్బంది పెట్టేవారని ప్రతీతి. కాని యువతరం రచయిత సీతారామ శాస్త్రి నిర్మాత తన దగ్గరకు వచ్చిన అరగంట లోగా పాట వ్రాసేసి కొత్త రికార్డు నెలకొల్పారు. వెంకటేష్ హీరోగా విశ్వనాథ్ దర్శకత్వంలో చిన్నబ్బాయ్ చిత్రానికి శాస్త్రి పాటలు వ్రాస్తున్నారు. చివరి పాట వ్రాయడానికి ఆయన ఎందుకో తాలుత బద్దకించారు. దర్శకుడు విశ్వనాథ్ ఇటీవల ఒకరోజు మద్రాసులోని సీతారామ శాస్త్రి ఇంటికి వెళ్లి కారెక్క మన్నారు. మధ్యలో కారు రికార్డింగ్ థియేటర్‌కు పోతుందని అయన వ్రాయ వలసిన పాట వ్రాసెమ్మని అడిగారట. కలం, కాగితం పట్టుకొన్న శాస్త్రిగారు, రికార్డింగ్ థియేటర్‌కు చేరే లోపు పాట వ్రాసి దర్శకుడికి అందించారు. ఈ విషయం తెలుసుకొన్న సంగీత దర్శకుడు ఇళయరాజా విస్తుపోయారట. చూడాలి మరి అరగంటలో వ్రాసిన ఆ పాట ఏ స్థాయిలో పాపులర్ అవుతుందో?

భూలోక రంభ

జానపద బ్రహ్మ వితలాచార్య పుత్రుడు దివి శ్రీనివాస్ "భూలోక రంభ" అనే జానపద చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రమేష్ బాబు, ఇంద్రజ హీరో, హీరోయిన్లు; పంచన, పిఆర్ వరలక్ష్మి, నరసింహ రాజు, ఎవిఎస్, గుంటు హనుమంత రావు పాత్రధారులు. కథ, మాటలు: కృష్ణ మోహన్, సంగీతం: మాధవపెద్ది సురేష్.

కొన 12 పేజీలో

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

శివారెడ్డి సంతాప సభ

జమీన్‌రైతు కవి శివారెడ్డి శేషురెడ్డి సంతాప సభ వర్తమాన సమాజం యాజమాన్యాన 3 తేది టౌన్‌హాల్ మీటింగు హాలులో జరిగింది. ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి మాట్లాడుతూ శివారెడ్డి నిరాడంబరత, నిష్కల్మషత గల కవి. 1937 నుంచి నాకు తెలుసు; శివారెడ్డి కవితలను పుస్తక రూపంలో తెచ్చే వారికి ఆర్థిక సహాయం చేస్తానని చెప్పారు. సమాజం అధ్యక్షులు పిపి రమణా రెడ్డి జమీన్‌రైతు పత్రికకు శివారెడ్డికి ఏర్పడిన అనుబంధాన్ని ఎవరూ తెంచలేక పోయినట్లు వివరించారు. అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, నిడిముసలి గోపాల రెడ్డి, డి. బ్రహ్మారెడ్డి శివారెడ్డి వ్యక్తిత్వాన్ని, కవితా తత్వాన్ని వివరించారు. వర్తమాన సమాజ కార్యదర్శి పొన్నాల రామసుబ్బారెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా సభ రెండు నిమిషాల మౌనం పాటించి శివారెడ్డికి శ్రద్ధాంజలి ఘటించింది.

కలెక్టరేట్ వద్ద బిజెపి పికెటింగ్

వరద బాధితుల సహాయ, పునరావాస కార్యక్రమాల్లో అవినీతి, పక్షపాతం చోటు చేసుకొన్నాయని నిరసిస్తూ బిజెపి 4 తేది కలెక్టరేట్ వద్ద పికెటింగ్ జరిపింది. ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలపై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేసింది. పెన్నా పొర్లుకట్టకు రివిట్‌మెంట్ చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో వారికి పక్కా ఇళ్లు కట్టించాలని నాయకులు కోరారు. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఎం. రమేష్, మహిళా మోర్చా నాయకురాలు పంపాన్ బేగం నాయకత్వం వహించారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	
9672	4,300/–
9674	4,700/–
5656	400/–
మొలగొలుకులు బియ్యం	
70కిలోలు	700/–
బంగారు సవర (8గ్రా)	3,920/–
వెండి 10 గ్రా.	75/–

పంచాజ్గమ్

పండుగలు

తేది 9 శనివారము నరక చతుర్థి
తేది 10 ఆదివారము దీపావళి

నవంబరు తిథులు

ఆశ్వీయుజ బహుళ

తే 9 శని త్రయోదశి ఉ.గ. 10.40 వ
తే 10 ఆది చతుర్దశి ఉ.గ. 1.13 వ
తే 11 సోమ అమావాస్య ఉ.గ. 3.26 వ

కార్తీక శుద్ధ

తే 12 మంగళ పాడ్యమి ఉ.గ. 8.45 వ
తే 13 బుధ విదియ ఉ.గ. 7.29 వ

తరువాత పూర్తిగా తదియ

తే 14 గురు చతుర్థి రా.గ. 4.25 వ
తే 15 శుక్ర పంచమి రా.గ. 2.17 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

చాటువులు – చమత్కారాలు

నెల్లూరు అవోహ యూజ మాన్యాన 3 తేది మూలాల బాలతిమ్మయ్య కళ్యాణ మండపంలో సాహిత్య సభ జరిగింది. వై. జగన్నాథం అధ్యక్షత వహించగా, బివి నరసింహం ఆంధ్ర సాహిత్యంలో చాటువులు చమత్కారాల గూర్చి సోదాహరణ ప్రసంగం చేసారు. తెలుగు శతకాలు, బోధిస్తున్నాయి. ప్రబంధాలు, ఇతర కావ్యాలు రసభరితా లైనవే కాని సామాజిక స్థితిగతులను ఏ మాత్రం వివరించ లేవు. ఆంధ్ర దేశంలోని ప్రజల జీవన విధానం – ఆచారాలు – సామాజిక అలవాట్లు – మనుగడపై చాటు పద్యరచన చేసిన కవీశ్వరులు ప్రసిద్ధులు లైనట్లు చెప్పారు. చాటు పద్య రచనకు శ్రీనాథ మహాకవిని ఆద్యునిగా అభివర్ణించా రాయన. సర్వోదయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ తిరిపాలు, ఆర్టీసీ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ సభలో పాల్గొన్నారు. పోడా చిదంబరం, ఎన్‌వి రమణయ్య, ఐ. వెంకటేశ్వర రావు, జివిఆర్ బాబులను అవోహ సన్మానించింది. అవోహ కార్యదర్శి ఎస్ వెంకయ్య వందన సమర్పణ చేసారు.

సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ వార్షికోత్సవం

నెల్లూరు పోస్టల్, జడ్పి, స్టేట్ బ్యాంక్ కాలనీల సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ద్వితీయ వార్షికోత్సవం అక్టోబర్ 31 తేది ఘనంగా జరిగింది. సభకు మాజీ శాసన మండలి సభ్యులు శింగరాజు రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. మదర్ థెరిస్సా హోమ్ సిస్టర్ రాన్సమ్ ముఖ్య అతిథిగా వచ్చారు. కౌన్సిల్ కార్యదర్శి టి. పార్థసారథి ఆహూతులకు స్వాగతం పలికి, నివేదిక సమర్పించారు. సంఘం అధ్యక్షులు పి. పట్టాభిరామయ్య, జి రామ్మూర్తి, ఐవిఎన్ నాయుడు, అంధుల పాఠశాల అధినేత శ్రీమతి రాజమ్మ, పివన్ రామానుజా చార్యులు ఉపన్యసించారు. సంఘం గౌరవాధ్యక్షులు కె. విశ్వజ్ఞానాచారిని ఈ సందర్భంగా సన్మానించారు. పి. కృష్ణారావు మదర్ థెరిస్సా హోమ్‌కు 516 రూపాయల విరాళం ప్రకటించారు. కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడు ఎన్. ఆంజనేయులు వందన సమర్పణ చేసారు.

ఇందిరమ్మ వర్ధంతి

అక్టోబరు 31 తేది ఇందిరమ్మ వర్ధంతి; ఇందిరా భవన్‌లో డిసిసి ఆధ్వర్యంలో లాంఛనంగా జరిపించారు. ఆనం సంజీవ రెడ్డి, వివేకానంద రెడ్డి, కెవి సుబ్బా రెడ్డి, చేవూరు దేవకుమార రెడ్డి, కెవిఆర్ విజయశేఖర రెడ్డి, కౌన్సిలర్ విజయకుమార్ నాయుడు, పి. సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు మార్కెట్‌లో మంత్రి పరిమితం!

రాష్ట్ర మార్కెటింగ్ మంత్రి రమేష్‌రెడ్డి తన స్థాయిని మరచి కేవలం నెల్లూరు ఎ.సి. మార్కెట్‌కు మంత్రిగా వ్యవహరిస్తున్నారని కూరగాయల మార్కెట్ వ్యాపారుల అసోసియేషన్ సహకార్యదర్శి కె. ఉదయశేఖర్, సభ్యుడు ఎం. రాజా విమర్శించారు. 6 తేది ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ పాత మార్కెట్‌లో ఉన్న వారికే షాపులు చాలక ఇబ్బంది పడుతుంటే, మంత్రి తన అనుచరులకు అక్రమంగా షాపులు ఇప్పించు కొనేందుకు దళారులను రంగంలో దింపినట్లు ఆరోపించారు.

దువ్వూరు రామిరెడ్డి

8వ పేజీ కొరవ

"అంతలో లౌకిక యదార్థములను భావంబు వ్రాలెను పక్షి విధాన"

పక్షి ఎంత కాలమని నింగిలో ఎగురు తుంది? నేల మీదకు రాక తప్పుతుందా? ఊహా ఉడ్డీనంలో వాళ్లు మరచి ఉన్న కవిని వాస్తవం కొట్టడుట నెలచి తట్టి లేపింది. ఇంత వరకు మనోజ్ఞంగా కనబడిన ప్రకృతి కొత్త రంగూ హంగూ మార్చుకొంటూ కవి కంటికి ప్రకృతి ఇట్లా కనిపించె –

"బొగ్గు కంబ ములట్లు పొడగట్టు చుండె
తత్రాంతమున నున్న తాళ వృక్షములు
చిమ్మ చీకటి నొంటి చిక్కుకొని యుండె!"

స్వాప్నికత కాదా? కాని రామిరెడ్డి కలయజూచి కలదెలుసు కొన్నారు.

బొగ్గు స్తంభాల వలె కనబడిన తాళ వృక్ష పంక్తులు, ముసిరిన ముని చీకటి కవికన్న దృశ్యం కల్లయని ధ్వని స్తున్నాయి.

ఆనంద వర్ధనా చార్యుల వారు 'కావ్యస్యాత్మా ధ్వనిః' అని సిద్ధాంతము చేసినారు. కావ్య శరీరానికి 'ధ్వని' ఆత్మ వంటిదనీ – అది

"ప్రతీయ మానం పునరన్య దేవ
వస్త్వస్తి వాణీషు మహా కవీనాం
యత్తత్ ప్రసిద్ధావయ వాతిరిక్తం
విభాతి లావణ్య మివాంగనాసు."

ఎలనాగల అవయవాల పొందికకు అతిరిక్తంగా అతీవ మనోహరంగా భాసించే లావణ్యం వంటిదని నిష్కర్ష చేశారు.

వాచ్యార్థాన్ని మించి – మించు వలె మెరిసే వ్యంగ్య వైభవమే 'ధ్వని'; అటువంటి 'ధ్వని'ని ధ్వనింప జేసే కవులే మహా కవి శబ్దవాచ్యులని ఆనంద వర్ధనా చార్యుల వారి నిగదింపు.

రామిరెడ్డి కృతులన్నింటి లోనూ ఈ వ్యంగ్యం తొంగి చూస్తూ ఉంటుంది.

హంస తూలికలు

2వ పేజీ కొరవ

నతిక్రమించి లావాదేవీ జరపడమే వీరు చేసిన నేరం.

సాధారణ పరిస్థితులలో అయితే ఛీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల అరెస్టుతో కంపెనీ షేర్ విలువ పాతాళానికి పడిపోయి వుండాలి. కాని ఐటిసి అధికారులు ముందుగానే జాగ్రత్త పడడంతో ఆ ప్రమాదం జరగలేదు. అప్పటికి బొంబాయి ఎక్స్ఛేంజి బ్రోకర్లు అక్టోబరు 29 తేది రాత్రి జరిగిన కంపెనీ డైరక్టర్ల అరెస్టు విషయం దాచిపెట్టి, 30 తేది మధ్యాహ్నం లోగా 38 లక్షల షేర్లు రూ.325ల రేటుతో అమ్మి వేశారు; వార్త బయటకు రాగానే రూ. 300లకు పడిపోయింది. అదృష్టవశాత్తు ఆరోజు ఉపగ్రహం లైన్స్ చెడిపోవు వల్ల నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ పని చేయలేదు. లేకుంటే మరొక 40 లక్షల షేర్లయినా ఇట్లా అమ్ముడు పోయి వుండేవి; అన్వేషణ ఉపగ్రహం రక్షించింది.

జిల్లావార్తలు

5వ పేజీ కొరః

ఎక్స్ఛేంజ్ సిబ్బంది రాపూరుకు సంబంధించిన లైన్లను పీకి వేస్తుండటంతో ఈ సమస్య ఏర్పడు తున్నట్లు తెలిసింది. టెలిఫోన్లను పడిదిద్ద కుంటే బిల్లులు కట్టేది లేదని వినియోగదారులు తీర్మానించు కొన్నారు. ఈ బెదిరింపు టెలిఫోన్ ఉన్నతాధికారుల చెవి కెక్కుతుందో లేదో చూడాలి.

తుమ్మగుంట దేవాలయంలో లక్షపూజ!

తుమ్మగుంటలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 24 తేది లక్షపూజ జరుగుతుంది. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అదే రోజు కృత్తిక దీప దర్శనం కూడా జరుగుతుందని ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ వై. రాధాకృష్ణా రెడ్డి తెలియ జేస్తున్నారు.

50 ఏళ్లక్రితం

3 పేజీ కొరవ

నెహ్రూ ఆ ప్రతిపాదనలోని అభిప్రాయానికి అనుకూలుడని కూడ తెలిసింది. ఈ దేశం బాగుపడ వలెనంటే నెహ్రూజీ ఆ వైఖరిని అవలంబించక తప్పదు.

ప్రజాభిప్రాయాన్ని తృటిలో కల్పించి ప్రజా ప్రభుత్వాలను పడలగొట్టే పత్రికల భామందులకు తాడు – బొంగరం లేని తిరుగుడు ఉన్నా దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లడం అసంభవం. అమెరికా దురదృష్టం అదే.

బ్రిటన్‌లో కొన్ని భామందుల కుటుంబాలు దేశం నిండా పత్రికలు నడుపు తున్నవి. వారికి ఇష్టం లేని పనులు జరిగితే – అవి ఎంత మంచివి అయినా సరే, ఆ భామందుల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి, వాటికి పత్రికా ప్రవేశం జరుగుతుంది.

పత్రికా రచయితలకు స్వేచ్ఛ లేదు. సంరక్షణ శూన్యం. పత్రికా రచయితలు శ్రీ కోటంరాజు రామారావు, భాషా సుబ్బారావు, చలపతిరావు, శంకర్ గార్ల వంటి ప్రతిభావంతుల నాయకత్వాన ఆందోళన లేపదిస్తే, దాల్మియా – బిర్లా ముఠాల దండయాత్ర నుండి మనకు విముక్తి చేకూరగలదు.

***

కామ్రేడ్ గాంధీ

గాంధీజీని మద్రాసు మహా సభలో "కామ్రేడ్ గాంధీ" అని ఒక వ్యక్తి పేర్కొన్నాడు. జైలులో మార్క్సిజం మీద, చివరకు బోషిరాసిన రాతలు గూడ క్షుణ్ణంగా చదివాడు కాబట్టి 'కామ్రేడ్' బిరుదు తగినదను కొన్నాడేమో? కాని నా ఉద్దేశంలో మార్క్సిజంను గురించి క్షుణ్ణంగా వ్రాసి చేశాడు కాబట్టి గాంధీజీ కామ్రేడ్ కాలేదనుకొంటా.

పల్లెటూళ్లు

వరగలి

మా డాక్టరు మంచివారు కాకుంటే రుజాపు చేయరారా? చాటుగా ఎందుకు చెప్పకొనేది?

-కొండమాచార్యులు

నాయుడుపేట

స్వర్ణముఖిలో చేలపిలార గిస్తున్న 50 బతల పందులు ఆగస్టు 30తేది పట్టుకొని అందరూ నెల్లూరు కొచ్చిరే. వాటిని ఎవరెవరు కట్టుకొన్నారు?

-బ్రిడ్జి

తులసిదాసు నాయుడుగారు

అభినవ ధర్మరాజని పేర్గాంచిన శ్రీనాయుడు గారు సబ్ జడ్జి పదవి నుండి రిటైరయిన సందర్భమున వారిని నెల్లూరు బలిజ సంఘము వారు 9తేది సాయంత్రం 5గంటలకు పురమందిరాన సన్మానింతురు.

- కొలనార్

నెల్లూరు ముచ్చట్లు

రాంజీ అస్తమయం

బుచ్చిరెడ్డిపాళెం, దొడ్లవరదారెడ్డి గారి సోదరులున్నూ, ఉత్తమ ఇల్లాలు దొడ్ల రుక్మిణమ్మగారి జీవితేశ్వరులున్నూ అయిన దొడ్ల రామిరెడ్డిగారు అకస్మాత్తుగా గుండె ఆగిపోయి 5తేది పగలు 11గంటలకు బుచ్చిలో చనిపోయిరని తెలుస్తున్నది. పుత్రశోకంతో కుమిలిపోతున్న ఆ తల్లికి భర్త శోకం మరీ భరించరాని వ్యథ. ఈ జన్మలో ఏ ప్రాణికి గూడ ఉపకారం దప్ప అపకారం ఎట్లాంటిదో చేసియెరుగని ఆ పరమ సాధ్వీమణికి యీ విపత్పరంపరల ప్రాప్తానికి కారణం పూర్వజన్మ కర్మ దప్ప మరేమిటంటారు. "ప్రారబ్ధం భుంజ్యంతే అవస్యం" తల్లీ ఊరడిల్లుము.

Before the 1st Addl. Motor Accidents Claims Tribunal, Nellore

O.P. No. 157/1991

Mule Malakonda Reddy
... Claimant

And

1. Hyderali and 2 others
... Respondents

To
Mr. Alijan,
Owner of Lorry M.E.D. 6263,
No. 7, Najegowa Lane,
Doddamavalli,
Bangalore - 560 627

The above named claimant has filed petition before the above tribunal, and you are mentioned as a party to the proceedings and posted to 14.11.96 for your notice. You are hereby required to be present on that date at 10.30 A.M. before the above tribunal and make your objections if any either in person or through an advocate. Otherwise the matter will be decided ex-parte.

// By Order //

K. Umamaheswara Rao
Advocate for Claimant

మాత్రలతో మేలు జరగదు – ఇన్సులిన్‌తోనే ఆరోగ్యం!

డాక్టర్ ఐ. అనిల్ కుమార్‌రెడ్డి

ప్రపంచంలో మొదటి వారంలో వియన్నా (ఆస్ట్రియా)లో మధుమేహ వ్యాధిపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఆ సదస్సులో 125 దేశాల నుంచి దాదాపు 5,000 మంది మధుమేహ వ్యాధి నిపుణులు, బయో కెమిస్టులు, ఇమ్యునాలజిస్టులు, జెనిటిక్ శాస్త్రజ్ఞులు పాల్గొన్నారు. ఈ సదస్సులో చాలా ఆసక్తికరమైన విషయాలు చర్చించారు. ఈ సదస్సులో భారత దేశం నుంచి కేవలం ముగ్గురు నైద్యులు పాల్గొన్నారు. వారిలో నేను ఒకడ్ని. ఈ సదస్సులోని కొన్ని ముఖ్య విషయాలు మీకు వివరిస్తాను.

భారత దేశ జనాభాలో 10-15 శాతం మంది వరకు షుగర్ వ్యాధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే ప్రతి ఐదు మంది మధుమేహ పేషెంట్లలో ఒకరు భారతీయుడు కావడం విశేషం. శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం 2015 సంవత్సరానికి ప్రపంచంలో షుగర్ వ్యాధి ఉండే వాళ్లు భారత దేశంలోనే పెచ్చుగా వుంటారు. అంటే 2015వ సంవత్సరానికి ప్రపంచంలో అత్యధిక షుగర్ వ్యాధి వున్న జనాభా కల్గిన దేశం భారత దేశం కాబోతుం దన్నమాట.

పట్టణా. గ్రామాల్లో కూడా అదే నిష్పత్తిలో మనకు కన్పిస్తుంది. 20 ఏళ్ల మునుపు చాలా మంది రయలసీమ గొప్పోళ్లే జబ్బుగా ఉదహరించే వారు. నేడు పరిస్థితి చూస్తే ఆ అభిప్రాయాన్ని మార్చుకో వలసి వస్తుంది.

అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, ఆస్ట్రియా, జపాన్, యూరపీలతో పోల్చి చూస్తే మన దేశంలోని మధుమేహ వ్యాధి పల్ల కలిగే చెడు దోషాలను ఎక్కువగా చూస్తున్నాం. చక్కెర వ్యాధిని గురించి సరైన అవగాహన లేకపోవడం, ఈ వ్యాధి వల్ల కలిగే చెడు దోషాలను నివారించే ఇన్సులిన్ ఇంజక్షన్ల ఉపయోగాన్ని గుర్తించ లేకపోవడం, నిరక్షరాస్యత వంటివి దీనికి కారణాలు.

షుగర్ వ్యాధి వల్ల మన శరీరంలో రక్తం చిక్కగా మారుతుంది. చిక్కగా మారిన రక్తం కొంత కాలం తర్వాత రక్త నాళాల రంధ్రాలలో పేరుకొని ఆ రంధ్రాలను పూడ్చి వేస్తుంది. గుండె, కళ్లు, కిడ్నీలు, కాళ్లకు సంబంధించిన రక్త నాళాలలో సంభవిస్తాయి. ఈ మార్పులు ఒకసారి జరిగితే తిరిగి ఈ అవయవాలను యధాస్థితికి తీసుకు రావడం సాధ్యం కాదు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ రక్తంలోని చక్కెర శాతాన్ని 160 మిల్లి గ్రాములు మించకుండా చూసుకోవాలి. 160 మిల్లి గ్రాముల కన్నా ఎక్కువ మించితే రక్తం చిక్కబడడం ప్రారంభిస్తుంది. చాలా మంది పేషెంట్లు తమ మూత్రంలోని చక్కెర శాతాన్ని చూసుకొంటారు. దీనివల్ల పెద్ద ప్రయోజనం లేదు. మూత్రంలోని షుగరును బట్టి వైద్యం చేసుకొనే రోజని శాస్త్రజ్ఞులు పెచ్చరిస్తున్నారు. రక్తంలోని చక్కెర శాతాన్ని ప్రతినెలా పరీక్ష చేయించుకొని తగు పరిమాణంలో వుంచు కొనడం మంచిది. చాలా మంది మాత్రలు మ్రింగుతూ ఆహారంలో పత్యంగా వుంటున్నామని అనుకొంటారు. కాని ఈ షుగర్ మాత్రలు మరియు ఆహారపు అలవాట్లు తమ రక్తంలో ఎంత శాతం వరకు చక్కెరను (బ్లడ్ షుగర్) తగ్గిస్తాయో తెలుసు కొనలేరు. వీటికంటే ముఖ్యంగా వ్యాయామం చాలా అవసరం. శారీరక వ్యాయామం లేనిచో మధుమేహాన్ని అదుపులో వుంచుకోవడం కష్టం. ప్రతి మనిషికి కనీసం రోజుకు 30 నిముషాలు వ్యాయామం అవసరం.

ఇన్సులిన్‌ను అర్థం చేసుకోండి

ప్రపంచ వ్యాప్తంగా తనారు భారీ ఎత్తున పరిశోధనలకు గురౌతున్న ఏకైక హార్మోను ఈ ఇన్సులిన్. ఈ ఇన్సులిన్ ప్రతి మనిషిలోను పాంక్రియాస్ అనే గ్రంథిలో తయారవు తుంది. ఈ గ్రంథి కడుపుకు దిగువన వెనుక భాగంలో వుంటుంది.

ఈ గ్రంథిలోని బి–కణాలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తాయి. మధుమేహం వున్నవారిలో ఈ ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోవడం లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సరిగా పనిచేయక పోవడం సంభవిస్తుంది. ఈ విషయాన్ని చాలా మంది అర్థం చేసుకోరు. ఈ ఎన్ని నిజాన్ని మనం గుర్తుంచు కొంటే మధుమేహ వ్యాధి గురించి దిగులు పడనవసరం లేదు.

మన దేశంలో షుగర్ వ్యాధి వున్నవారి వైద్య విధానాన్ని పరిశీలిస్తే - 85 శాతం వరకు షుగర్ మాత్రలు వాడుతుంటారు. 15 శాతం వరకు ఇన్సులిన్ ఇంజక్షన్లు వాడుతుంటారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూస్తే మన దేశంలో ఇన్సులిన్ వాడకం చాలా తక్కువ. ఎందు వల్లంటే మన దేశ ప్రజలలో ఇన్సులిన్‌పై అపోహలు చాలా పెచ్చుస్థాయిలో వున్నాయి. కొంత మంది పేషెంట్లు వైద్యులు ఇన్సులిన్ ఇంజక్షన్లు వాడడం మంచిదని చెప్పగానే ఇక ఆ వైద్యులను కలవడం మానేస్తారు. అలా చేయడం వారికి నష్టమని చాలా మంది పేషెంట్లు గ్రహించ లేకున్నారు. మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి ఆగిపోయి నప్పుడు షుగర్ మాత్రలు పనిచేయవు. అటువంటి పరిస్థితులలో ఎంత పెచ్చు మోతాదులో షుగర్ మాత్రలు వాడినప్పటికీ వారి రక్తంలో చక్కెర శాతం తగ్గదు. ఈ పరిస్థితిలో ఎంత త్వరగా ఇన్సులిన్ వాడడం మొదలు పెడితే అంత మంచిది. లేకపోతే అవయవాలు ప్రమాదాలకు లోనవుతారు. ఇన్సులిన్ ఇంజక్షన్లు క్రమంగా

కొరవ 12 పేజీలో

ఇది నిజంగా విచారించదగ్గ విషయం. మధుమేహ వ్యాధి శాస్త్రజ్ఞుల పరిశోధన ప్రకారం ఆస్పత్రిలలో 40 సం.లకు పైబడిన వారికి మాత్రమే చక్కెర వ్యాధి రోగుతుంది. కాని భారతీయులలో 30 సం.లకే ఈ వ్యాధి ప్రారంభ మౌతున్నది. రానున్న కాలంలో 20 సం.లకు పైబడ్డ వారిలోనూ పంశ పారంపర్యంగా చక్కెర వ్యాధి సంక్రమించడాన్ని మనం చూస్తాం. ఈ రుగ్మతకి ధనికులలో, పేదలలో,

కీర్తి – శేషుడు

– జయంపు కృష్ణ

అలతి అలతి కవితలు అల్లినాడు
ముద్దు ముద్దు పద్యాలు చెక్కినాడు
పల్లె పదములు హాయిగా పాడినాడు
ప్రజల హృదయాల పరిమళించినాడు –

లేగంట పాడు మట్టిన పుట్టినాడు
మాగాణి సంగతులన్నీ నేర్చినాడు
కష్ట జీవికి ఆరువైపుల నిలిచినాడు
కైరాఫ్ జమీన్‌రైతుగా గెలిచినాడు –

సింహపురి సీమ భాషను, యాసను
సింహం వలె కూర్చి, పేర్చి
శివారెడ్డి పద్యాలుగా వార్చి,
పద్దించినావు జనుల మనుసుల నిండ –

భగవద్గీతను సైతము కలముతో
కలుపు తీసినట్టు పరినారు మధుముల
సులభమైన పదముల పొందుపరచి,
సర్వజన సుబోధకం చేసినారు –

మరువము మా పద అక్షర అరుగులు
విధవము మా శైలి స్ఫూర్తి తొడుగులు
అందుకే మీరు ఈ అపురూప హారతి
అందిస్తున్నది సింహపురి సాహిత్య భారతి –

(అంకితం – నైతుకవి శివారెడ్డి శేషారెడ్డిగారికి – జయంపు కృష్ణ)



ముదివర్తిలో వరద బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ స్త్రీ విభాగ సభ్యులు; చిత్రంలో శేడీలయన్స్ గవర్నర్ యడ్డపల్లి అమ్మతవల్లి వున్నారు.

ప్రకృతి అందాలు, పసందైన శృంగారాలు, పదునైన మాటలు, మంచి పాటలు

తాత - మనుమడు

ఇది వరకు "తాత – మనవడు" పేరున దాసరి నారాయణ రావు ఒక చిత్రం రూపొందించాడు. ఇప్పుడు డి. రామానాయుడు ఆ పాత పేరును ఉపయోగించుకొని కొత్త చిత్రం నిర్మించారు. పేరు ఒకటే అయినా ఈ రెండు చిత్రాల కథాంశాలూ వేరు వేరు.

డి. రామానాయుడు నిర్మించిన "తాత – మనవడు" చిత్రానికి పేరే కాదు, కథ కూడా పాతదే. ఇది ముక్కోణపు ప్రేమ కథ. ఇంత వరకు ఎన్నో చిత్రాల్లో చూసింది. ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయిని ప్రేమించటం, చివరన ఒక అమ్మాయి త్యాగం చెయ్యటం.

చిత్రం పేరూ, కథ పాతవే అయినా దర్శకుడు కె. సదాశివ రావు తన ప్రతిభతో ఆ పాతదనపు దుమ్ము దులిపి, చిత్రాన్ని కొత్తగా తయారు చేశారు. ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయిని ప్రేమించి నప్పుడు ఆ ఇద్దరిలో ఎవరు త్యాగం చెయ్యాలి, ఎలా చెయ్యాలి, ఎవరు అతన్ని పెళ్ళి చేసుకోవాలి అన్న విషయాన్ని దర్శకుడు చాలా ఆసక్తికరంగా, సున్నితంతో చూపారు.

ఈ చిత్రానికి సంబంధించిన కథ, మాటలు పరుచూరి బ్రదర్స్ వ్రాశారు. గోపి (వినోద్ కుమార్) చిన్నతనాడే అమెరికా వెళ్ళి అక్కడ చదివి తన తాత (కృష్ణంరాజు) అమ్మమ్మల (శారద) వద్దకు తిరిగి వస్తాడు. తాతకు ఇద్దరు కూతుళ్ళు. పెద్ద కూతురు కులాంతర వివాహం చేసుకొని స్వాతిని (నంఘవి) ప్రసవించి చనిపోతుంది. కులాంతర వివాహం చేసుకున్నందున పెద్ద కూతురంటే అమ్మమ్మకు ఇష్టం లేదు. అందువల్ల స్వాతిని, అనాధాశ్రమంలో ఉంచి పెంచుతారు తాత. ఇక తాత రెండవ కూతురు జ్యోతి (రంజిత) అనే అమ్మాయిని ప్రసవించి చనిపోతుంది. జ్యోతిని అమ్మమ్మ గారాబంగా పెంచు తుంది.

అమెరికా నుంచి తిరిగొచ్చిన గోపిని జ్యోతి ప్రేమిస్తుంది. ఉద్యోగరీత్యా ఆ ఊరు వచ్చిన స్వాతిని తన ఇంట్లో వుంచుతాడు తాత. గోపి స్వాతిని ప్రేమిస్తాడు. తాత, తన మనవడు గోపి పెళ్ళి స్వాతితో జరిపించాలను కుంటాడు. అమ్మమ్మ గోపి పెళ్ళి జ్యోతితో జరిపించాలని పట్టుబడు తుంది. ఈ సమస్య మీద తాత అమ్మమ్మల మధ్య ద్వంద్వ యుద్ధం ప్రారంభ మవుతుంది. ఇద్దరూ విడిపోతారు.

తాతకు బద్ధ విరోధియైన కాళయ్య (కోట శ్రీనివాస రావు) జ్యోతిని అపహరించి వేశ్య గృహానికి తరలిస్తాడు. గోపి పెళ్ళి ఆమెను రక్షిస్తాడు. ఆమెకు సున్నితంగా వుంచటంతో డాక్టరు

చిత్రసమీక్ష

గిద్దలూరు గోపాలరావు

చేత (డి. రామానాయుడు) పరీక్ష చేయిస్తాడు. జ్యోతికి బ్లడ్ క్యాన్సర్ అని తెలుస్తుంది. ఈ విషయాన్ని రహస్యంగా వుంచుతాడు గోపి. గోపికి జ్యోతి మీద జాలి కలుగుతుంది. తన మనసు మార్చుకొని స్వాతికి బదులు జ్యోతిని పెళ్ళి చేసుకో నిర్ణయించు కుంటాడు. అందుకు అమ్మమ్మ సంతోషించి గోపి, జ్యోతి వివాహానికి ఘటనలు చేయించి పెళ్ళి ఏర్పాట్లు చేస్తుంది. గోపి పెళ్ళి స్వాతితోనే జరిపించాలని, గోపి, స్వాతి వివాహ పత్రికలు అచ్చు వేయించి వారిద్దరి వివాహానికి ఏర్పాట్లు జరుపుతాడు తాత. గోపి పెళ్ళి ఎవరితో జరుగు తుందన్న సన్నివేశం ఎర్రటి తుంది. అక్కడికి చచ్చిన డాక్టర్ జ్యోతి క్యాన్సరు జబ్బు విషయం బహిర్గతం చేస్తాడు. అది తెలుసుకున్న జ్యోతి, తన ప్రేమను త్యాగం చేసి గోపి, స్వాతిల వివాహం జరిపిస్తుంది.

దర్శకుడు ప్రతి సన్నివేశాన్ని పట్టుగా చిత్రీకరించాడు. చిత్రంలో చాలా పాత్రలవున్నాయి. ప్రతి పాత్రను పరిధిలో పరిధిగా ఉపయోగించుకొని చక్కగా నడిపించారు. జ్యోతికి క్యాన్సరు వ్యాధి వున్నదని తెలిసే వరకు చిత్రం వినోదభరితంగా సాగుతుంది. ఆ తర్వాత విషాదం అలుము కుంటుంది. పరుచూరి బ్రదర్స్ కుల వ్యవస్థ మీద, వివాహ వ్యవస్థ మీద, తాళిబొట్టు పుటుక మీద ఇచ్చిన వివరణలు బాగున్నాయి.

ఈ చిత్రంలోని అయిదు పాటలూ మధవపెద్ది సురేష్ కుగ్గిన

కొరవ 12 పేజీలో

సినిమా

9వ పేజీ కొరవ

పాపం–రోజా

తన సొంత చిత్రం "బాకీనార్ట్" బాక్సాఫీస్ బద్దలు కొడుతుం దంటూ దాని తమిళ డబ్బింగ్ హక్కులు ఎంతో పెద్ద మొత్తానికి అమ్మాలని చూసింది సినీనటి రోజా. కాని తెలుగు చిత్రం అపజయం పాలవడంతో తమిళ డబ్బింగును బయటు పడెయ్యడానికి ఆమె, ఆమె సోదరుడు కుమారస్వామి రెడ్డి చాలా తంటాలు పడుతున్నారు. అసలు అది కోడి రామకృష్ణ డైరెక్ట్ చేసిన చిత్రమేనా అంటున్నారు చాలా మంది. అటువైన దీక్షగా ఉండే డైరెక్టరును నియమించు కోవాలనే నిర్ణయానికి వచ్చింది రోజా. తన తదుపరి చిత్రం "విశ్వామిత్రం" తీస్తుంది. ఎప్పుడో 1 చిత్ర నిర్మాతగా రోజా ఇదివరకటి చిత్రాల్లో కూడా చాలా నష్ట పోయింది. అది తెలిసి చాలా మంది తోటి తారలు వెంతోక్కిస్తున్నారు.

ప్రచారపు ఎత్తుగడ!

విభిన్న పాత్రలు పోషించే సత్తా వున్న నటుడిగా పేరు గాంచిన కమల్ హాసన్ తన చిత్రాల పబ్లిసిటీని కూడా విభిన్నంగా చేస్తారు. భారతీయుడు చిత్రంలో ఆయన ధరించిన ముసలి పాత్ర మేకప్‌లో మద్రాస్ నగరంలోని హోటళ్లన్నీ తిరిగినా, ఆయన్ను ఎవరూ కనుక్కో లేకపోయినట్లు పత్రికల వారితో అన్నట్లు చెప్పారాయన. ప్రస్తుతం ఆయన 'భామనే సత్యభామనే' చిత్రంలో అమ్మమ్మ పాత్ర పోషిస్తున్నారు. ఈ పాత్ర మేకప్‌లో ఆయన ఏకంగా మద్రాసులోని ఓ బ్యాంకు పేపిలోకి వెళ్లబోయారట. సెక్యూరిటీ సిబ్బంది ఆమెను గట్టిగా పట్టుకోగా ముఖ్యమంత్రి కరుణానిధి బయటకు వచ్చి కమల్ (హాసన్)ను లోనికి తీసుకు వెళ్లారట. ఈ విషయానికి పత్రికల్లో బ్రహ్మాండమైన పబ్లిసిటీ వచ్చింది. కమల్ ఈ చిత్రంలో బామ్మ గొంతుతో ఒక పాటను కూడా పాడుతున్నారు. గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఈ చిత్ర నిర్మాత.

ఖుష్బూ సన్నబడుతుందా?

లావు తగ్గడానికి ఖుష్బూ చాలా కాలంగా నానా యాతనలు పడుతోంది. ఇటీవల మాంసాహారం తినడం మానివేసింది కూడా. అయినా ప్రయోజనం లేకపోయింది. ఒక రోజు కెజర్ విజయను చూసి "ఇంత వయసైనా మీరింకా నాజూకుగా ఉండ డానికి కారణ మేమిటో" అని అడక్కుండా ఉండ లేకపోయింది. "మా ఇంట్లో స్విమ్మింగ్ పూల్ ఉందమ్మా" ప్రతి రోజూ గంటసేపైనా ఈత కొడ్తాను. అదే నా దేహ పరిశ్రమ, అంది కెజర్ విజయ. దానితో ఖుష్బూ తన భవనంలోనూ ఒక ఈత కొలను నిర్మించ డానికి సన్నాహాలు చేస్తోంది.

"లైఫ్‌లో వైఫ్"

సాధారణంగా తన కాబోయే భార్య ఫలానా విధంగా ఉండాలని భావించే బ్రహ్మచారులు చాలామంది ఉంటారు. పెళ్ళయ్యాక కూడా ఇతర స్త్రీలను కొంటెగా చూస్తూ తమ భార్య వారిని పోలి వుండాలని భావిస్తూ, పరిహాసాలాడటం కూడా కొందరికి సహజమే. అయితే తన భర్త కొంటెతనం ఇతరులకు ఎక్కువ జాగ్రత్త కలిగిస్తుంటోందని భయపడి, అతడ్ని మార్చుకోవ డానికి ప్రయత్నించే భార్యగా స్వర్ణ నటిస్తోంది. రమేష్‌లోని చిలిపి తనాన్ని హుందాతనంగా మార్చడమే ఆమె పాత్ర, అన్నారు రమేష్ రాజా. ఈయన దర్శకత్వం వహిస్తున్న "లైఫ్‌లో వైఫ్" చిత్రంలో శివాజీరాజా, చిన్నా, బ్రహ్మానందం, బాబూ మోహన్, తనికెళ్ళ భరణి, ఎవిఎస్, గుండు హనుమంత రావు, గణేశ్, ఐరన్‌లెగ్ శాస్త్రి, దువ్వాసి మోహన్ కుమార్, అనంత్, నిర్మలమ్మ, ఉత్తర, రూపిణి, ప్రత్యూష, పల్లవి, మధుమణి పాత్రధారులు. సంగీతం : రమణీ భరద్వాజ్.

ఇన్సులిన్

11వ పేజీ కొరవ

వేసుకోవడం మా* అలవాటు. ఇన్సులిన్ వల్ల మన శరీరానికి ఎలాంటి హాని జరుగదు. అభివృద్ధి చెందిన దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్వీడన్, ఫిన్లాండ్, స్విస్ దేశాలను నేను సందర్శించి నప్పుడు దాదాపు 60 శాతం పేషెంట్లు ఇన్సులిన్ ఇంజక్షన్లు వాడుతూ ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడుపు తున్నారు. డయాబిటిస్ వారి జీవన విధానంలో ఏ పనికీ అడ్డు రావడం లేదు. క్రీడాకారులు, డాక్టర్లు, ఇంజనీర్లు, పైలట్లలో కూడా ఈ వ్యాధి వున్నప్పటికీ, వారు ఎంతో ఆరోగ్య వంతంగా రోజుకు 10 నుండి 16 గంటలు పనిచేస్తున్నారు. కానీ మన దేశంలో ఈ వ్యాధిపైన, వైద్య విధానం పైన నూతన ప్రక్రియలపైన అవగాహన లోపించడం వల్ల చాలా మంది ఈ వ్యాధికి బలి అవుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే మన దేశ ప్రజలు పస్తులుంటూ కూడా ఈ వ్యాధిని అదుపులో వుంచుకో లేకున్నారు. విదేశీయులు మంచి ఆహారం తీసుకొంటూ ఈ వ్యాధిని అదుపులో వుంచు కుంటున్నారు.

ఈ చేదు వాస్తవాన్ని ప్రతి ఒక్కరు అంగీకరించి తీరాలి. అందుకే మనం కూడా మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్య వంతంగా జీవించా లంటే మధుమేహ వ్యాధికి సక్రమమైన చికిత్స చేయించు కోవాలి. 2015 సంవత్సరానికి మన భారత దేశం అటు జనాభాలోను ఇటు మధుమేహంలోనూ ప్రపంచ దేశాలన్నింటి కంటె ముందంజలో వుండ బోతుంది. ఇది నిజంగా దురదృష్ట కరమైన పరిణామమే; రానున్న కాలం గడ్డుకాలం కనుక మన మందరం ఇప్పటికే మేలుకొని ఒక ఆరోగ్య వంతమైన సమాజాన్ని ఏర్పాటు చేయాలి. ఆస్ట్రియాలో జరిగిన అంతర్జాతీయ మధుమేహ వ్యాధి సదస్సులో వెలువడ్డ ఈ నిజాలు మీ అందరికీ తెలుపాలని, భారత దేశ ప్రజలు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా వుండాలన్నదే డాక్టర్‌గా నా తపన.

చిత్రసమీక్ష

11వ పేజీ కొరవ

విభిన్నమైన సంగీత వరవడిలో, మాధుర్య పరంగాను, దృశ్య పరంగాను ఆకట్టు కుంటాయి. "అదిరేటి డ్రస్సు మీరేస్తే, యాయిరే యాయిరే" – అనే పేరడీ పాట నవ్వుల్లో ముంచెత్తు తుంది. "ప్రొహిబిషన్ వున్నప్పుడు కుంటే నీ దివిలో షవ్వేనోయ్" – అనే పాట ప్రొహిబిషన్ మీద పెద్ద చురక వేస్తుంది. "మాఘమాసం ముహూర్తం చూసుకుంది" – అనే డ్యూయట్ దృశ్యాన్ని వి. శ్రీనివాస రెడ్డి కెమెరా శృంగార భరితంగా చిత్రీకరించింది. పచ్చని ప్రకృతిని భూదేవి ధరించిన ఆకుపచ్చ పట్టుచీరలా గోచరింప జేసింది.

వినోద్ కుమార్, కృష్ణంరాజు, శారదల నటన వారు పోషించిన పాత్రల ప్రతిష్టను పెంచింది. చిత్రానికి ప్రాణం పోసింది. రంజిత, సంఘవిలు బాగా నటించారు. కోట శ్రీనివాస రావు, శివాజీ రాజాలు దుష్టపాత్రల్లో రాణించారు. బ్రహ్మానందం, ఐరన్‌లెగ్ శాస్త్రి, ఎవిఎస్, ధర్మవరపు సుబ్రహ్మణ్యం బాగా నవ్వించారు.


ప్రతి అంశం మీద దర్శకుడు చూపిన శ్రద్ధ, చేసిన కృషి మొత్తం చిత్రాన్ని రక్తి కట్టించాయి. అందరూ చూడ తగ్గ చక్కటి కుటుంబ చిత్రంగా రూపుదిద్దాయి. దర్శకుడుగా కె. సదాశివ రావు విజయ పథానికి ఈ చిత్రం మరో మెట్టు.

శ్రద్ధాంజలి

మా అభివృద్ధికి కారకులు

పి. చంద్రశేఖర్ రెడ్డి గారు, B.E.

(డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కోవూరు)



జననం: 1.7.41 మరణం: 26.10.96

26.10.1996 తేది అమెరికాలో పరమపదించారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమారుడు	భార్య
పి. సునీల్‌రెడ్డి, (కార్పొరేట్ ఇంజనీర్, USA)	సునీతా శేఖర్
కుమార్తె	అల్లుడు
డా. సుదతి	అశోక్ రెడ్డి, (కార్పొరేట్ ఇంజనీర్, USA)
సోదరి	బావ
డా. కుసుమ సి. మోహన్ (USA)	సి. రామమోహన్ రెడ్డి
సోదరులు	
పి. బాలకృష్ణారెడ్డి,	పద్మనాభరెడ్డి

8.11.96 తేది కలువాయి మండలం, మంచాలపల్లి గ్రామంలో అన్నదానం జరుగును

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore